
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పల్నాడు
జిల్లా వార్తలు
5
గురువారం 16 మే 2024





కాలిబూడిదైన బస్సు, టిప్పర్

కొన్ని గంటల ముందు వరకు అమ్మమ్మ, తాతయ్యకు కబుర్లు చెబుతూ ఆడుకుంది ఆ పాప.. బుజ్జిబుజ్జి మాటలకు మురిసిపోతూ మెల్లిగా మనవరాలితో కలిసి నిద్రలోకి జారుకున్నారు.. హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ ఓటేయడానికి వచ్చిన ఓ యువకుడు అప్పుడే అమ్మా నాన్నతో మాట్లాడి రెప్పవాల్చారు.. పిల్లల చదువుల కోసం హైదరాబాద్ లో ఉంటూ ఓట్ల పండగలో పాల్గొనడానికి స్వగ్రామం బాట పట్టి తిరుగు ప్రయాణమయిన వ్యక్తి మరొకరు... ఇలా అందరూ దాదాపుగా ఓటేయడానికి సొంతూరి బాట పట్టి హైదరాబాద్‌కు తిరుగుపయనమయిన వారే ఆ బస్సులో ఉన్నారు.

అర్ధరాత్రి ఘోరం





మృతి చెందిన కాశీ బ్రహ్మేశ్వర రావు ఆయన మనుమరాలు ఖ్యాతి సాయి



మృతి చెందిన లక్ష్మి



మృతి చెందిన శ్రీనివాసరావు

తెల్లవారుజాము **1.30** గంటలు

బస్సులో అంతా నిద్రావస్థలో ఉన్నారు. అకస్మాత్తుగా ఎదురుగా వస్తున్న గ్రావెల్ లోడుతో ఉన్న టిప్పర్ ఆ బస్సును ఢీకొంది. ప్రమాద ధాటికి టిప్పర్ డీజిల్ ట్యాంకర్ పేలిపోయి మంటలు ప్రారంభమయ్యాయి. క్షణాల్లో ఆ మంటలు బస్సుకు అంటుకున్నాయి. బస్సులోని ప్రయాణికులు ఈ హఠాత్పరిణామానికి నివ్వెరపోయారు. ఆర్తనాదాలు చేస్తూ బస్సు దిగి రావడానికి ప్రయత్నించారు. వీరిలో కొందరు బస్సు దిగిరాగా మరికొందరు బస్సులోనే చిక్కుకు పోయారు. టిప్పర్, ట్రావెల్స్ బస్సుల డ్రైవర్లు అక్కడికక్కడే మృతి చెందారు. బస్సులోని ప్రయాణికులు నలుగురు సజీవ దహనం అయ్యారు.

- గ్రావెల్ లోడు టిప్పర్ - బస్సు ఢీ
- మంటలలో చిక్కుకున్న ట్రావెల్స్ బస్సు
- ఆరుగురి సజీవ దహనం ● మృతుల్లో ఓ చిన్నారి
- ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆహుతి
- చిలకలూరిపేటకు సమీపంలో ఘటన
- ఓటు వేసి హైదరాబాద్ తిరిగి వెళుతుండగా విషాదం
- సంఘటనా స్థలంలో భీతావహ దృశ్యాలు

బస్సులోనే.. సజీవ దహనం











చికిత్స పొందుతున్న క్షతగ్రాతులు

● షాక్‌కు గురయ్యాం : తాటి సాయిలక్ష్మి సోపిరాల

చినగంజాంలో మంగళవారం రాత్రి 12 గంటల సమయంలో బస్సు ఎక్కాం. గంటసేపు ప్రయాణించగానే ప్రమాదానికి గురైంది. నిద్రమత్తులో ఏమి జరిగిందో తెలుసుకునే లోపే మంటలు వ్యాపించాయి. బుధవారం హైదరాబాద్‌లో ఇంటర్వ్యూకి హాజరు కావాల్సి ఉంది. భగవంతుడి దయవల్ల ప్రాణాపాయం తప్పింది.

● కళ్ల ముందే దగ్ధమైంది : టి.రాజ్యలక్ష్మి, మమత

బస్సులో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. బస్సులో మంటలు, బయట చిమ్మచీకటి ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి. ప్రాణాలు దక్కించుకునేందుకు కొంతమంది కాలుతున్న ద్వారం గుండా, కొంతమంది కిటికీ అద్దాలు పగలుకొట్టుకుని బయటకు దూకారు. మేము తప్పించుకుని బయటకు వచ్చేలోపే బస్సు కళ్ల ముందే దగ్ధమైంది.

అర్ధరాత్రి స్పందించిన ఏలూరి

పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో సంఘటన స్థలం వద్దకు వచ్చారు. క్షతగాత్రులను తన వాహనంలో చిలకలూరిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. తెల్లవారుజామున 5 గంటల వరకు ఆయన సంఘటనా స్థలంలోనే ఉన్నారు. మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, మంత్రి విడదల రజిని ప్రమాదం జరిగిన తీరును చూసి చలించి పోయారు. మృతులకు రూ.25 లక్షలు పరిహారం ఇవ్వాలని పుల్లారావు డిమాండ్ చేశారు. పక్కనే జరుగుతున్న ఓడరేవు నకరికల్లు రోడ్డు విస్తరణ పనుల గుత్తేదారు సరైన భద్రత, సూచికల ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. రోడ్డు విస్తరణకు అవసరమైన గ్రావెల్‌ను టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారు. ఆ క్రమంలోనే టిప్పర్ ఎదురుగా వస్తున్న ట్రావెల్స్ బస్సును ఢీకొంది. బస్సు డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నాడన్న అనుమానాలున్నాయి.



రోధిస్తున్న బంధువులు



చిలకలూరిపేట, చినగంజాం, పర్చూరు, బాపట్ల, గుంటూరు, మే 15: పల్నాడు జిల్లా చిలకలూరిపేటకు సమీపంలో బుధవారం తెల్లవారుజామున 1.30 గంటల ప్రాంతంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఆరుగురు సజీవ దహనం అయ్యారు. చీరాల చిలకలూరిపేట మార్గంలో ఈ ప్రమాదం జరిగింది. బాపట్ల జిల్లా చినగంజాం నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న ఓ ట్రావెల్ బస్సు చిలకలూరిపేట మండలం ఈవూరివారిపాలెం డొంక సమీపంలో ఎదురుగా వస్తున్న టిప్పర్‌ను ఢీకొంది. టిప్పర్ ఆయిల్ ట్యాంకు పగిలి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. బస్సు పూర్తిగా తగలబడి పోగా, టిప్పర్ ధ్వంసమైంది. చిలకలూరిపేట 108 వాహనం సిబ్బంది అక్కడకు చేరుకుని 29 మంది గాయపడినట్టుగా గుర్తించారు. వారికి ప్రాథమిక చికిత్స చేశారు. వీరిలో 20 మందిని చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన వారిలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఉన్నారు. వారిలో నీలాయపాలెం గ్రామానికి చెందిన భార్య భర్తలు ఉప్పుగుండూరి కాశీ బ్రహ్మేశ్వరరావు(64), లక్ష్మి(55), వారి మనుమరాలు ముప్పరాజు ఖ్యాతి సాయిని(8), గొనసపూడి గ్రామానికి చెందిన దావులూరి శ్రీనివాసరావు(52)తో పాటు చీరాలకు చెందిన ట్రావెల్స్ బస్సు డ్రైవర్ అంజి (35), టిప్పర్ డ్రైవర్ మధ్యప్రదేశ్‌కు చెందిన హరిసింగ్ (39) మృతుల్లో ఉన్నారు.

రెప్పపాటులో తీవ్ర విషాదం

టిప్పర్ ఢీకొన్న ఘటనలో క్షణాల్లో మంటలు వ్యాప్తితో రెప్పపాటులో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఏం జరిగిందో తెలుసుకునే లోపలే బస్సును మంటలు చుట్టుముట్టాయి. నిద్రమత్తులో ఉన్న ప్రయాణికులకు ఏం జరుగుతుందో అర్థం కాక ప్రాణాలు కాపాడుకునేందుకు ఎవరికి తోచినట్లు వారు కిటికీల్లో నుంచి అద్దాలు పగలగొట్టుకొని కిందకు దూకేశారు. వయసు రీత్యా పెద్దవారైనా కాశీబ్రహ్మేశ్వరరావు లక్ష్మి దంపతులకు ఏం చేయాలో పాలుపోలేదు. ఇంతలో భావన చిన్నారి ఖ్యాతి శ్రీసాయిని వెంటబెట్టురేని కిందకు దిగేందుకు మెయిన్ డోర్ వద్దకు వెళ్లారు. అయితే మెయిన్ డోర్ విరిగి లోపలికి పడడంతో పాటు మంటలు ఎగిసి పడడంతో అటు నుంచి కిందకు దిగడానికి సాధ్యం కాలేదు. అదే సమయంలో వెనకవైపు కిటికీ అద్దాలు పగలగొట్టి కిందకు దిగుతున్నట్లు తెలుసుకున్న భావన చిన్నారి చేయి పట్టుకుని అటువైపు వెళ్ళింది. ఎగిసి పడుతున్న మంటలు.. హాహాకారాలతో భయపడిన చిన్నారి ఎటుపోవాలో అర్థం కాక తాతయ్య అంటూ కాశీ బ్రహ్మేశ్వరరావు వద్దకు వెళ్ళింది. దీంతో చిన్నారిని లాక్కొంచేందుకు భావన ప్రయత్నించింది. అప్పటికే పరిస్థితి చేయి దాటి పోతుండడంతో బయటకు దిగిన ప్రయాణికులు భావనను బలవంతంగా కిటికీ నుంచి బయటకు లాగేశారు. దీంతో భావన ప్రాణాలతో బయటపడింది. బస్సులో చిక్కుకుపోయిన కాశీ బ్రహ్మేశ్వరావు లక్ష్మిలతో పాటు వారి మనవరాలు ఖ్యాతి అగ్నికి ఆహుతయ్యారు. ప్రమాదం నుంచి మృత్యుంజయురాలైన భావన ప్రస్తుతం గుంటూరులోని రమేష్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది.



ప్రమాద స్థలంలో పరిశీలన జరుపుతున్న అడిషనల్ డీజీ శంఖబ్రత బాగ్చి, గుంటూరు ఎస్పీ తుషార్ డూడి

సంఘటనా స్థలంలో అధికారులు

ప్రమాదం గురించి తెలిసిన వెంటనే చిలకలూరిపేట రూరల్ సీఐ శ్రీనివాసరెడ్డి, సిబ్బంది ఘటనాస్థలికి వచ్చారు. అగ్నిమాపక దళం మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించగా అప్పటికే బస్సు పూర్తిగా తగలబడింది. బస్సులోని నలుగురు ప్రయాణికులు గుర్తుపట్టలేని రీతిలో మాంసపు ముద్దలుగా మిగిలారు. వీరితోపాటు టిప్పర్ డ్రైవర్, బస్సు డ్రైవర్ కూడా సజీవ దహనమయ్యారు. అడిషనల్ డీజీ శంఖబ్రతబాగ్చీ, గుంటూరు ఎస్పీ తుషార్ డూడి, నరసరావుపేట డీఎస్పీ వర్మ, నరసరావుపేట ఆర్డీవో సరోజిని, చిలకలూరిపేట ఆర్డీవో నాగలక్ష్మి తదితరులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఘటనా స్థలం వద్దే పోస్టుమార్టం నిర్వహించి మృతదేహపు భాగాలను బంధువులకు అప్పగించారు.

బిడ్డను కోల్పోయి రోదిస్తున్న వెంకట సుబ్బారావు

ముప్పరాజు వెంకట సుబ్బారావు అనే వ్యక్తి ఒంగోలులోని సిరి చందన స్కానింగ్ సంస్థలో పనిచేస్తుంటారు. వారి కుమార్తె ముప్పరాజు ఖ్యాతి సాయి (8). ఆ పాప మూడవ తరగతి వరకు చదువుకుంది. నాలుగవ తరగతిలో చేరటానికి సిద్ధంగా ఉన్న సమయంలో వేసవి సెలవులు వచ్చాయి. తాతయ్య అమ్మమ్మలతో కలిసి కొద్దిరోజులు హైదరాబాదులో ఉండడానికి బస్సులో వారితో బయలుదేరింది. ఈ ప్రమాదంలో ఆ పాప మృతి చెందడంతో వెంకట సుబ్బారావుతో పాటు ఆయన కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.


పలువురుకి గాయాలు

చినగంజాం: స్వగ్రామంలో ఓటు వేసి వెళ్తుండగా జరిగిన ఘటనలో చినగంజాం మండలానికి చెందిన నలుగురు సజీవ దహనమవగా పలువురు గాయపడ్డారు. పసుమర్రు వద్ద జరిగిన దుర్ఘటనలో నీలాయపాలెం గ్రామానికి చెందిన ఉప్పుగుండూరు కాశీబ్రహ్మేశ్వరావు(65), ఆయన భార్య లక్ష్మి(55), మనవరాలు ముప్పరాజు సాయికార్తిశ్రీ(8), గొనసపూడి గ్రామానికి చెందిన దావులూరి శ్రీనివాసులు(53) బస్సులో సజీవ దహనమయ్యారు. గొనసపూడి గ్రామానికి చెందిన యాముల ఆకాష్, గడ్డిపూడి తేజ, కడవకుదురుకి చెందిన గొల్లపూడి ఉదయభాను, తాటి రాజ్యలక్ష్మి, చినగంజాం పంచాయతీ అంబేద్కర్ నగర్‌కు చెందిన మేడికొండ అంకయ్య, మేడికొండ సౌజన్య, మేడికొండ అక్షయ, బొలిమేర సుధాకర్, బడుగు సంజన, సోపిరాల గ్రామానికి చెందిన తాటి సాయిలక్ష్మి, దొడ్డా మమత, కొత్తపాలెం పంచాయతీ పరిధిలోని భాగ్యనగర్‌కు చెందిన వాయిల అంజలి, రామచంద్రానగర్‌కు చెందిన పెద్దింగు నాగరాజు, ఆయన భార్య లక్ష్మి, కుమారుడు ఈశ్వరసాయి, బొమ్మిడి మాలతి, మోటుపల్లి పంచాయతీ పరిధిలోని అడవీధిపాలేనికి చెందిన రాయని బాలాజీ, నీలాయపాలెం గ్రామానికి చెందిన ఉప్పుగుండూరు భావన, కన్నెగంటి స్మైలీ, సామినేని సింధుజ, ఆమెభర్త అంజిబాబులకు గాయాలయ్యాయి. మిగిలిన వారు స్వల్ప గాయాలతో బయట పడ్డా రు. ఈ ఘనతో ఆయా గ్రామాల్లో విషాదం అలుముకుంది. గొనస పూడి గ్రామానికి చెందిన దావులూరి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో హైదరాబాదులో ఉంటున్నారు. గ్రామంలోని పొలాలను కౌలుకు ఇచ్చి వాటి ఆదాయంతో కుటుంబాన్ని పోషించుకుంటూ, హైదరాబాద్‌లో పిల్లలను చదివించుకుంటున్నారు. గ్రామంలో ఓటు వేయడానికి కుటుంబసభ్యులతో వచ్చారు. శ్రీనివాసరావు భార్య అంజమ్మ, కుమారుడు సోమవారం రాత్రి హైదరాబాదు వెళ్లారు. మంగళవారం రాత్రి శ్రీనివాసరావు హైదరాబాదు వెళ్తూ సజీవ దహనమయ్యారు.



ప్రయాణికులతో మాట్లాడుతున్న పోలీసులు

కూటమి..ధీమా



(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

- అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలలో నిక్షిప్తం
- జిల్లాలో పెరిగిన ఓటింగ్ శాతం
- తమకే అనుకూలం అంటున్న టీడీపీ నేతలు
- భారీ ఆధిక్యంపై తెలుగుదేశం కూటమిలో ఉత్సాహం
- నరసరావుపేట లోక్‌సభ కూటమిదే...
- శాసనసభ నియోజక వర్గాల్లోనూ స్పష్టమైన ఆధిక్యం!

నరసరావుపేట లోక్‌సభ స్థానంలో విజయంపై తెలుగుదేశం పార్టీ కూటమి ధీమాతో ఉంది. భారీ ఆధిక్యం లభిస్తుందని అంచనా. పోలింగ్ సాగిన తీరు, ఓటర్ల నాడిపై ముఖ్యనేతలతో టీడీపీ, వైసీపీ అభ్యర్థులు ఎవరికి వారు ఫలితంపై సమీక్షించారు. అత్యధికంగా ఓటర్లు టీడీపీ కూటమి వైపే మొగ్గు చూపారన్న అభిప్రాయాన్ని నేతలు వ్యక్తపరిచినట్లు తెలిసింది. ఏడు శాసనసభ నియోజకవర్గాల్లోనూ స్పష్టమైన ఆధిక్యం వస్తుందని అంచనా వేశారు. సామాజిక వర్గాల వారీగా ఎక్కువమంది ఓటర్లు టీడీపీకి అండగా నిలిచారని భావిస్తున్నారు. చిలకలూరిపేట, సత్తెనపల్లి నియోజకవర్గాల్లో టీడీపీ ఎంపీ అభ్యర్థికి భారీ మెజార్టీ లభిస్తుందని అంచనా వేస్తున్నారు. మరో మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూడా మంచి మెజార్టీని కైవసం చేసుకుంటామని లెక్కలు వేసుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకతతోనే ఓటర్లు మండుటెండల్లోనూ భారీగా తరలివచ్చారని చెబుతున్నారు. పోలింగ్ శాతం ఎక్కువగా నమోదు కావడం తమకు కలిసొస్తుందని టీడీపీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

ఏడింటిలో ఆరు చోట్ల కూటమికే...

లోక్‌సభ స్థానం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఐదింటిని టీడీపీ కూటమి కైవసం చేసుకుంటామని ఆ పార్టీ వర్గాలు ఓట్ల లెక్కలతో సహా తెలియజేస్తున్నాయి. చిలకలూరిపేట నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో కూటమి అభ్యర్థిగా ప్రత్తిపాటి పుల్లారావు గెలవబోతున్నట్లు అంచనా. సత్తెనపల్లి నియోజకవర్గంలో మాజీ మంత్రి, కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ విజయం ఖరారైపోయిందన్న ప్రచారం జరుగుతోంది. ఒక్క నరసరావుపేట అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీ నువ్వా నేనా అన్న రీతిలో సాగింది. ఇదే విధంగా పోలింగ్ సరళి నమోదైంది. ఇరు పార్టీలు ఎవరికి వారు గెలుపు తమదే అన్న ధీమా వ్యక్తం చేస్తున్నారు. పెదకూరపాడు, వినుకొండ, గురజాల, మాచర్లలో టీడీపీ అభ్యర్థులకే విజయావకాశాలు ఉన్నట్టు పోలింగ్ సరళి తెలియజేస్తోంది. మాచర్లలో ఓటర్లు మార్పు కోరుకున్నారు. అరాచకాలకు ఎదురొడ్డి ఓట్లు వేశారు. ఎమ్మెల్యే పిన్నెల్లి బ్రదర్స్ అరాచకాలతో ఐదేళ్ల పాటు అట్టుడికిన మాచర్ల నియోజకవర్గంలో ప్రశాంతత కోరుకున్న ఓటర్లు టీడీపీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డికి ఓటు ద్వారా అండగా నిలిచారు. గురజాల, సత్తెనపల్లి నియోజకవర్గంలో జనసేన ఓట్లు పూర్తిగా టీడీపీ అభ్యర్థులకు పోలయ్యాయి.

నియోజకవర్గం	మొత్తం ఓటర్లు	పోలైన ఓట్లు	పోస్టల్ బ్యాలెట్	హోం ఓటింగ్	పోలైన ఓట్లు	శాతం
● పెదకూరపాడు	2,32,463	2,07,307	2,187	195	2,09,689	90.21
● చిలకలూరిపేట	2,26,646	1,92,655	2,409	156	1,95,220	86.13
● నరసరావుపేట	2,32,778	1,88,701	3,551	176	1,92,428	82.67
● సత్తెనపల్లి	2,42,047	2,10,500	2,458	155	2,13,113	88.05
● వినుకొండ	2,64,559	2,36,036	2,560	351	2,38,947	90.32
● గురజాల	2,73,971	2,30,944	2,353	18	2,33,315	85.16
● మాచర్ల	2,62,404	2,19,766	2,568	153	2,22,487	84.79
మొత్తం	17,34,858	14,85,909	18,086	1,204	15,05,199	86.76

పోలింగ్ శాతం 86.76

నరసరావుపేట, మే 15: జిల్లా వ్యాప్తంగా 86.76 శాతం ఓట్లు పోలయ్యాయి. గత ఎన్నికల్లో 86 శాతం ఓట్లు పోలు కాగా 0.76 శాతం పోలింగ్ పెరిగింది. మొత్తం 17,34,858 ఓటర్లు ఉండగా 15,05,199 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. 7,27,518 మంది పురుషులు, 7,58,988 మంది మహిళలు, ఇతరులు 88 మంది, ఎన్నికల విధులకు హాజరైన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా 18,086 మంది, వృద్ధులు, వికలాంగులు ఇంటి వద్ద నుంచే 1,204 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అత్యధికంగా వినుకొండ నియోజకవర్గంలో 90.32 శాతం ఓట్లు పోలవగా అత్యల్పంగా నరసరావుపేట నియోజకవర్గంలో 82.67 శాతం ఓట్లు పోలయ్యాయి. పెద్దఎత్తున ఓట్లు పోలు కావడంపై ప్రధాన పార్టీలు తెలుగుదేశం, వైసీపీలు బూత్‌ల వారీగా వారికి వచ్చే ఓట్లను లెక్కించుకోవడంలో తలమునకలవుతున్నారు. ఏజెంట్లు ఇచ్చే సమాచారం ఆధారంగా అభ్యర్థులు వారికి పోలయ్యే ఓట్లను అంచనా వేసుకుంటున్నారు. మొత్తం మీద పట్టణాల్లో ఓటర్లు కూడా ఉత్సాహంగా ఓటు వేశారు. పట్టణాల్లో ప్రభుత్వం వ్యతిరేక ఓటు పోలై ఉంటుందని ఇరు పార్టీల అభ్యర్థులు అంగీకరిస్తున్నట్లు పార్టీల నేతలు చెబుతున్నారు. గ్రామాల్లో ఎవరికి పట్టున్న గ్రామంలో వారి అనుకూలంగా ఓట్లు పోలు చేయించు కోవడంలో అభ్యర్థులు సక్సెస్ అయ్యారని అంచనా వేస్తున్నారు. తమకు లభించే ఓట్లపై కూడికలు తీసివేతల్లో వారు నిమగ్నమయ్యారు. జిల్లాలో ఎన్నికల ఫలితాలపై రాజకీయ శిబిరాల్లో ఉత్కంఠ నెలకొంది. ఓటర్ల నిర్ణయం ఈవీఎంలో నిక్షిప్తమై ఉంది. ఫలితాల కోసం ఇంకా 19 రోజులు ఆగాల్సి ఉండటంతో అభ్యర్థుల్లో టెన్షన్ నెలకొంది. అయితే ఎవరికి వారు తామే గెలుస్తామంటూ వారికి వచ్చే ఓట్లు ఇలా ఉండబోతున్నాయంటూ పార్టీ క్యాడర్‌కు లెక్కలు తెలియజేస్తున్నాయి. అయితే కొందరు అభ్యర్థుల శిబిరాల్లో ఉత్సాహం.. ఇంకొందరు అభ్యర్థుల శిబిరాల్లో ఉత్కంఠ నెలకొంది.

మహిళలే ఎక్కువ..

నరసరావుపేట లోక్‌సభ స్థానంలో పురుషుల కంటే మహిళలే ఎక్కువ మంది ఓటర్లు ఉన్నారు. ఓటుహక్కు వినియోగంలో పురుషుల కంటే మహిళలే ముందున్నారు. పురుషుల కంటే 31,470 మహిళలు అధికంగా ఓటు హక్కు వినియోగించుకోవడం విశేషం. 8,88,159 మంది మహిళలు ఓటర్లుగా నమోదవగా 7,58,988 (85.45 శాతం) మంది ఓటేశారు. 8,45,508 మంది పురుషుల్లో 7,27,518 (86.04శాతం) మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. థర్డ్ జెండర్స్ 88 మంది ఓటేశారు. లోక్‌సభ స్థానంలో 17,34,858 ఓటర్లు నమోదవగా 14,86,594 ఓటుహక్కు వినియోగించు కున్నారు. 85.69 శాతం మంది ఓటేసినట్లు ఆర్‌వో, కలెక్టర్ శివ శంకర్ లోతేటి ప్రకటించారు. నరసరావుపేట శాసనసభ నియోజకవర్గంలో అత్య ల్పంగా 82.67 శాతం, వినుకొండలో అత్యధికంగా 90.32 శాతం పోలింగ్ నమోదైంది.

భయం.. భయం

- జిల్లాలో కొనసాగుతున్న 144 సెక్షన్
- పట్టణాల్లో షాపులు మూయించిన పోలీసులు
- మాచర్ల, కారంపూడిల్లో అప్రకటిత కర్ఫ్యూ వాతావరణం
- గృహ నిర్బంధంలో ఎమ్మెల్యేలు కాసు, పిన్నెల్లి, గోపిరెడ్డి

7లో..

దిక్సూచి
DIKSUCHI

సైన్స్ విద్యార్థుల కోసం

టెన్త్, ఇంటర్ తరవాత
What Next

(నిన్నటి పేజీ తరువాయి)

హోమ్ సైన్స్ అండ్ ఫుడ్ టెక్నాలజీ

ఇంటర్ బైపీసీతో పూర్తిచేసినవారు ఈ కోర్సుల్లో చేరవచ్చు. న్యూట్రిషనిస్ట్, డైటీషియన్స్, ఫుడ్ టెక్నాలజిస్టులుగా ఉపాధి లభిస్తుంది. సమతుల ఆహారంపై ఈ మధ్య కాలంలో అందరికీ ఆసక్తి ఏర్పడటంతో ప్రైవేటు రంగంలోనూ ఇబ్బడిముబ్బడిగా అవకాశాలు పెరుగుతున్నాయి. ముడి ఆహార పదార్థాలను మనుషులు, జంతువులు ఆసక్తిగా, అవసరమైనప్పుడు తినేట్టు చేయడమే ఫుడ్ టెక్నాలజీ కోర్సు. వివిధ పద్ధతులు ఆచరించి, మరికొన్ని కలిపి ఆహార పదార్థాలు రుచికితోడు నిల్వ ఉండేలా చేస్తుంటారు. ప్రస్తుతం దేశంలో మూడు కోట్లమంది నెలలో ఎక్కువ రోజులు ప్యాకేజీ ఫుడ్‌పై ఆధారపడి ఉన్నారు. మరో రెండు కోట్ల మంది త్వరలోనే ఈ జాబితాలో చేరే పరిస్థితిలో ఉన్నారని సర్వేలు చెబుతున్నాయి. అందుకే దేశంలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఐదో స్థానంలో ఉన్నాయి. ఫుడ్ టెక్నాలజీ పరిశ్రమలో ఆర్గానిక్ కెమిస్టులు, బయోకెమిస్టులు, అనలిటికల్ కెమిస్టులు, హోమ్ ఎకనమిస్టులు, ఇంజనీర్లు(కెమికల్, మెకానికల్, ఇండస్ట్రియల్, ఎలక్ట్రికల్, అగ్రికల్చరల్, సివిల్, ప్యాకింగ్), రీసెర్చ్ సైంటిస్టులు, మేనేజర్లు, అకౌంటెంట్‌లు మొదలైన వారికి అవకాశాలు ఉంటాయి. ఎంపీసీ, బైపిసితో ఇంటర్ పూర్తిచేసి ఈ రంగంలోకి వెళ్లవచ్చు.



కోర్సు అందించే కొన్ని సంస్థలు

- Acharya N.G. Ranga Agricultural University, Bapatla, Andhra Pradesh,
- Prof. Jayasankar Agricultural University, Rajendra Nagar, Hyderabad-500030,
- Central Food Technology Research Institute, Mysore-570020, Karnataka.
- Central Institute of Fisheries Education, Fisheries University Road, Seven Bungalows, Andheri(W), Mumbai - 400061, Maharashtra, Website: www.cife.edu.in
- College of Agricultural Technology, Marathwada Krishi Vidyapeeth, Parbani-431402, Maharashtra.
- CSK Krishi Vishwa Vidyalaya, Palamuru-176060, Himachala Pradesh, Website: www.hillagric.org
- Govind Ballabh Pant University of Agriculture and Technology, Pantnagar-263145, Dist. Udham Singh Nagar, Uttarakhand, Website: www.gbpuat.ac.in
- Guru Nanak Dev University , Department of Food Science & Technology, Amritsar-143005, Punjab, Website: www.gndu.ac.in
- Harcourt Butler Technological Institute, Nawab Ganj, Kanpur-208002, Uttar Pradesh, Website: www.hbti.ac.in
- IIT(Indian Institute of Technology), Kharagpur - 721302, West Bengal.
- Jadhavpur University, Department of Food and Technology and Biochemical Engineering, 188 Raja S.C Malik Road, Kolkata-200032, West Bengal, Website: www.jadavpur.edu
- Mahatma Gandhi University, Priyadarshini Hills PO, Kottayam-686560, Kerala, Website: www.mguniversity.edu
- Manipur University, Canchipur, Imphal, Manipur,Website: www.manipuruniv.ac.in
- M.S.University, Vadodara-390002, Gujarat, Website: www.msuboroda.ac.in
- National Dairy Research Institute, NDRI Deemed University Karnal-132001, Haryana, Website: www.karnal.nic.in
- National Sugar Institute, P.O: NSI Kalyanpur, Kanpur-208017, UttarPradesh.

క్యాబిన్ క్రూ

క్యాబిన్ క్రూ అంటే విమానంలో పనిచేసే సిబ్బంది. ప్రయాణికులు విమానంలో ఎక్కడానికి ముందు ప్రారంభమై, వారిని సురక్షితంగా చేర్చేంత వరకు కొనసాగుతుంది. సాధారణంగా వారానికి 30 వరకు పనిగంటలు ఉంటాయి. అయితే ఇతర ఉద్యోగుల్లా రోజుకు ఇన్ని గంటలు ఉండే అవకాశం ఉండదు. ఒకే రోజు 20 గంటలు కూడా పనిచేయాల్సి రావచ్చు. అయినా ఒత్తిడిని ఏమాత్రం దరిచేరనీయకుండా చూసుకోవాలి. క్యాబిన్ క్రూలో చేరడానికి సాధారణంగా డిగ్రీని అర్హతగా పరిగణిస్తారు. వయసు 19-27 సంవత్సరాల మధ్యలో ఉండాలి. కొన్ని ప్రైవేట్ ఎయిర్‌లైన్స్ సంస్థలు ఇంటర్ పాసైనవారికీ ఉద్యోగాలు ఇస్తాయి. అలాంటివారి వయసు 18-21 సంవత్సరాల మధ్యలో ఉండాలి. హోటల్ మేనేజ్‌మెంట్/ టూరిజం డిప్లొమా ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది. ఎయిర్ హోస్టెస్‌లకు ప్రత్యేక శిక్షణ కూడా ఉంటుంది. ఫస్ట్‌ఎయిడ్ తదితరాలను నేర్పిస్తారు. ఇక్కడ పని చేయాలనుకునే వారికి హిందీ, ఇంగ్లీషు భాషలు తప్పనిసరిగా వచ్చి ఉండాలి. పెద్ద పెద్ద సంస్థలు ఎయిర్ హోస్టెస్‌లకు మంచి మొత్తంలో జీతాలుగా ఇస్తాయి.

పారా మెడికల్

సాధారణంగా రోగులు డాక్టర్ల దగ్గరికి వెళ్లిన తరవాత పలు రకాలు టెస్టులు చేయించుకోవాల్సి ఉంటుంది. వీటన్నింటినీ డాక్టర్లు నిర్వహించరు. ఈ విషయంలో పారా మెడికల్ సిబ్బంది సహాయపడతారు. పారా మెడికల్ కోర్సుల్లో ఆప్టోమెట్రీ, ల్యాబ్ టెక్నాలజీ, ఫిజియోథెరపీ, రీహాబిలిటేషన్ మొదలైనవన్నీ ఉంటాయి. ఈ కోర్సుల్లోని చాలా విభాగాల్లో ఉద్యోగ అవకాశాలతో పాటు, స్వయం ఉపాధికి కూడా అవకాశం ఉంటుంది.

ఫోరెన్సిక్ సైన్స్

ఫోరెన్సిక్ అనేది లాటిన్ పదం. ఫోరెన్సిక్ సైన్స్ అనేది నేరాలను శాస్త్రీయంగా నిర్ధారించే శాస్త్రం. ఫిజికల్, మెడికల్, బయోలాజికల్, మెడికల్ తదితర సబ్జెక్టుల నుంచి పుట్టిన శాస్త్రం ఇది. మొదటిసారిగా భారత ప్రభుత్వం 1972లో న్యూఢిల్లీలో లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్రిమినాలజీ అండ్ ఫోరెన్సిక్‌సైన్స్(www.nicfs.nic.in)ను ఏర్పాటు చేసింది. ఇది కేంద్ర హోం మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో పనిచేస్తుంది. ఈ సంస్థ ఇప్పటి వరకు వేలాది మందికి ఫోరెన్సిక్ సైన్స్‌లో శిక్షణ ఇచ్చింది. వీరిలో ప్రపంచంలోని 200 దేశాలవారు ఉన్నారు. ఢిల్లీ ఇన్‌స్టిట్యూట్‌తోపాటు కోల్‌కతా, హైదరాబాద్, చండీగఢ్‌లో ఫోరెన్సిక్ లేబోరేటరీలను ఏర్పాటు చేసింది. క్రిమినాలజీలో ఎంఏ, ఫోరెన్సిక్ సైన్స్‌లో ఎమ్మెస్సీ కోర్సును ఎల్ఎన్‌జెపి - ఎన్ఐసిఎఫ్ఎస్ అందిస్తోంది. ఒక్కో దానిలో 20 సీట్లు ఉన్నాయి. ఇక్కడ పీజీ డిప్లొమా ఇన్ డాక్యుమెంటేషన్, ఫోరెన్సిక్ బాలిస్టిక్, ఫోరెన్సిక్ బయాలజీలతో పాటు కొన్ని షార్ట్‌టర్మ్ కోర్సులు కూడా ఉన్నాయి. ఫోరెన్సిక్ సైన్స్‌కు సంబంధించి దేశంలోని పలు యూనివర్సిటీలు వివిధ కోర్సులను అందిస్తున్నాయి. విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీలో ఎంఏ ఇన్ క్రిమినల్ జస్టిస్ కోర్సు ఉంది. ఏ డిగ్రీ చేసినవారైనా ఈ కోర్సులో చేరొచ్చు. అదేవిధంగా గుజరాత్‌లోని గాంధీనగర్‌లో గుజరాత్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ (www.gfsu.edu.in) కూడా ఉంది.

కోర్సు అందించే కొన్ని సంస్థలు

- Anna University (Chennai 600025) - Post - BE Diploma in Forensic Engineering
- Bundelkhand University (Jhansi 284128)-PG Diploma in Forensic Science
- PG Diploma in Criminology; University of Delhi (Delhi 110007)-Certificate in Forensic Science(3 months)
- Dr. B.R. Ambedkar University(Agra 282004) -MSc(Forensic Science)
- Dr.Hari Singh Gour Vishwavidyalay (Sagar 470003)-MSc.(Criminology), MA (Criminal and Forensic Science).
- Karnataka University (Dharwad-580003)-MA (Criminology and Forensic Science)
- Lucknow University (Lucknow 226007)-PG Diploma in Forensic Anthropology
- University of Madras (Chennai 600005)-MA (Criminology), and MSc. (Forensic Science)
- Osmania University (Hyderabad 500007)-MSc. (Forensic Science Laboratory)
- Panjab University(Chandigarh 160014)-PG Diploma in Forensic Science and Criminal Science.
  1- Punjabi University (Patiala 147002) - MSc(Forensic Science)
- Amity University (Sector 44, Noida-UP) BSc. and MSc. (Forensic Science).

ఫిజికల్, కెమికల్ అండ్ ఎర్త్ సైంటిస్టులు

ఇంజనీరింగ్ ద్వారా కెమికల్ ఇంజనీరింగ్ చేయవచ్చు. బీఎస్సీ, ఎమ్మెస్సీ కెమిస్ట్రీ చేసిన వారికి కూడా కెమికల్‌కు సంబంధించిన స్పెషలైజ్డ్ డిప్లొమాలు ఉన్నాయి. జేఎన్‌టీయూ, ఆంధ్రా, ఓయూలలో కొన్ని కోర్సులను ఆఫర్ చేస్తున్నాయి. ఫిజిక్స్, మేథ్స్‌లో కూడా ఇలాంటి కోర్సులు ఉన్నాయి. డిగ్రీ/పీజీల్లో జాగ్రఫీ సబ్జెక్టులు చదివిన వారు జియాలజిస్టులుగా వెళ్లవచ్చు. ఓషనోగ్రఫీకి సంబంధించిన కోర్సులు ఆంధ్రా యూనివర్సిటీలో ఉన్నాయి. కెమికల్ ఇండస్ట్రీ, ఫిజిక్స్ అండ్ అలైడ్ ఫీల్డ్‌లో ఉపాధి ఉంటుంది. మేథమెటీషియన్స్ అండ్ స్టాటిస్టీషియన్స్, జియాలజిస్టులుగా, జాగ్రఫీ అండ్ జాగ్రఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ స్పెషలిస్టులుగా, మెట్రోలాజిస్టులుగా, ఓషనోగ్రాఫర్లుగా అవకాశాలుంటాయి.

ఆర్కిటెక్చర్ & కన్‌స్ట్రక్షన్ ఇండస్ట్రీ

మేథ్స్‌తో ఇంటర్ పూర్తిచేసినవారు ఇందులో ఇంజనీరింగ్ చేయవచ్చు. టెన్త్ తరవాత పాలిటెక్నిక్ డిప్లొమా ఆధారంగా కూడా సర్టిఫికెట్ పొందవచ్చు. ఆర్కిటెక్చర్, నేవల్ ఆర్కిటెక్చర్, కన్‌స్ట్రక్షన్ రంగాల్లో ఉద్యోగాలుంటాయి.

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.
లేదా ఈ కింది యూఆర్ఎల్
https://ejyothy.com/cjd3qajలో చదవండి.

మర్చెంట్ నేవీ

ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతులు, దిగుమతులు ఎక్కువ మొత్తం నౌకా రవాణా ద్వారానే జరుగుతున్నాయి. అందుకు కారణం మిగిలిన రవాణాలతో పోలిస్తే ఇది చాలా చౌక. అందుకే ప్రపంచ వ్యాప్తంగా షిప్పింగ్ ఇండస్ట్రీకి మంచి ఆదరణ ఉంది. మర్చెంట్ నేవీలోకి వెళ్లినవారికి అనుకూలతలు, ప్రతికూలతలు రెండూ ఉన్నాయి. కొత్త కొత్త ప్రదేశాలకు వెళ్లడం వీరికి అనుకూలత. అయితే నెలల తరబడి సముద్ర ప్రయాణంలోనే జీవితం గడిచిపోతుంది. కుటుంబ జీవితం కూడా దూరమవుతుంది. నేవిగేటింగ్ ఆఫీసర్, రేడియో ఆఫీసర్, మెరైన్ ఇంజనీర్స్ తదితరాల్లో కెరీర్ వెతుక్కోవచ్చు. ఇప్పటివరకు ఇందులో మహిళలకు అవకాశాలు లేవు. అయితే షిప్ డాక్టర్లు, రేడియో ఆఫీసర్లుగా ఇప్పుడిప్పుడు వారు ఇందులోకి ఎంటర్ అవుతున్నారు. కోల్‌కతాలోని మెరైన్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, ముంబైలోని చాణక్యలో చేరాలంటే మాత్రం జెఇఇలో ర్యాంకు సాధించాల్సి ఉంటుంది.

ఇవికాకుండా... మర్చెంట్ నేవీలో శిక్షణ ఇచ్చే సంస్థలు

- Indian Maritime University (T.S. Chanakya), Karave Village, Sector 34, Nerul, Navi Mumbai, Maharashtra 400706, Ph: 022 2770 3876.
- Praveenya Institute of Marine Engineering & Maritime Studies (PRIME), D.No.-1-74-15, Plot No.61/3,Sector 3, MVP Colony, Visakhapatnam, Andhra Pradesh 530017,
- AMET UNIVERSITY, Plot No.135, East Coast Road, Kanathur, Chennai, Tamil Nadu 603112, Ph: 044 2747 2904.
- Commander Ali's Academy of Merchant Navy, Commander Ali's Estates, Survey No.469, Donthi, Shivampet Mandal, Medak District, Telangana 502334.
- Dr.B.R.Ambedkar Institute of Technology, Polytechnic Road, Pahargaon,, Junglighat, Port Blair, Andaman and Nicobar Islands 744103, Ph: 03192 259 693.
- Indian Maritime College, Masilamani Street, T.Nagar, Chennai-600 0178. Ph: 044 2433 6953
- NUSI MARITIME ACADEMY, NUSIWA-DO, Sucaldem,Chinchinim, Salcette-Goa-403715, Ph: 0832 277 3859

(మిగిలిన వివరాలు రేపటి పేజీలో)

నవ్య | చిత్రజ్యోతి

గుడి కోసం ఎన్టీఆర్ విరాళం



చిన్న సాయం చేసి ఆ విషయం ఊరంతా చాటుకుంటున్న రోజులివి. కానీ ఓ మంచి పని కోసం లక్షల రూపాయల విరాళం ఇచ్చి కూడా ఆ విషయం ఎక్కడా ఎవరికీ చెప్పకుండా మౌనంగా వహించి తన ప్రత్యేకత మరోసారి చాటుకున్నారు జూనియర్ ఎన్టీఆర్. విషయం ఏమిటంటే.. ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లాలోని జగ్గన్న పేటలో ఉన్న వీరభద్రస్వామి దేవాలయానికి ఎన్టీఆర్ రూ. 12.50 లక్షల విరాళం ఇచ్చారు. ఇది ఎప్పుడు ఇచ్చారో కూడా ఎవరికీ తెలీదు. చిన్న ఊరు, చిన్న గుడి కావడంతో ఈ విషయం బయటకు కూడా రాలేదు. అయితే ఇటీవల ఎవరో ఆ గుడికి వెళ్లి అక్కడున్న శిలా ఫలకం మీద జూనియర్ ఎన్టీఆర్ పేరు చూసి ఆ విషయాన్ని సోషల్ మీడియాలో షేర్ చేయడంతో అందరికీ తెలిసింది. ఎన్టీఆర్ మంచి మనసుకి ఫిదా అయిన నెటిజన్లు ఆయనకు అభినందనలు తెలుపుతూ కామెంట్స్ పెడుతున్నారు.

డబుల్ డోస్... దిమాకీ కిరికిరి



రామ్ పోతినేని, దర్శకుడు పూరి జగన్నాథ్ కాంబినేషన్‌లో వచ్చిన బ్లాక్ బస్టర్ 'ఇస్మార్ట్ శంకర్'కు సీక్వెల్‌గా వస్తున్న చిత్రం 'డబుల్ ఇస్మార్ట్'. హీరో పుట్టిన రోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ 'దిమాకీ కిరికిరి' పేరుతో టీజర్ విడుదల చేశారు. ఇందులో రామ్ ఇస్మార్ట్‌నెస్, కావ్యా థాపర్ పరిచయం, సంజయ్‌దత్ పవర్‌ఫుల్ ఎంట్రీ అలరించాయి. అద్భుత శివలింగం, క్లైమాక్స్ ఫైట్ .. భారీ జనసమూహం కూడా ఆకట్టుకున్నాయి. ఈ సినిమాలో కూడా స్పిర్చువల్ టచ్ ఉంటుందని హింట్ ఇచ్చారు దర్శకుడు పూరి. హైదరాబాద్ యాసలో రామ్ చెప్పే డైలాగులు, మాస్ యాక్షన్ ప్యాక్డ్ అవతార్ అలరించాయి. డబుల్ ఎనర్జీ, డబుల్ ఫన్‌తో ఈ సినిమా ఉంటుందని టీజర్ చూడగానే అర్థమవుతుంది.

తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ సినిమాను విడుదల చేయడానికి నిర్మాతలు పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్ సన్నాహాలు చేస్తున్నారు.

వినోదానికి తెర



● నెలాఖరు దాకా సింగిల్ స్క్రీన్ థియేటర్ల మూత

పరీక్షల సీజన్, ఇండియన్ ప్రీమియర్ లీగ్, సార్వత్రిక ఎన్నికలు.. ఇలా అన్నీ ఒకేసారి రావడంతో థియేటర్లకు వెళ్లే జనమే కరువయ్యారు. మినిమం ఆక్యుపెన్సీ కూడా లేకపోవడంతో నష్టాలను తట్టుకోలేక కొన్ని సింగిల్ స్క్రీన్ థియేటర్లు దాదాపు రెండు వారాల పాటు మూతపడనున్నాయి. పెద్ద సినిమాలేవీ ఇప్పట్లో లేకపోవడం, చిన్న సినిమాలను చూసేందుకు ప్రేక్షకుడు ఆసక్తి చూపకపోవడం వల్ల రోజురోజుకీ థియేటర్లలో ఆక్యుపెన్సీ తగ్గిపోతోంది. ఈ కారణంగానే ఈనెల 17 నుంచి నెలాఖరు వరకూ థియేటర్లను స్వచ్ఛందంగా మూసేయ్యాలని కొంతమంది థియేటర్ యజమానులు నిర్ణయించుకున్నారు. తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్‌కు, ఈ నిర్ణయానికీ ఎలాంటి సంబంధం లేదని, ఇప్పట్లో పెద్ద సినిమాల విడుదల లేకపోవడంతోనే తాము ఈ నిర్ణయం తీసుకున్నామని ఓ ఎగ్జిబిటర్ వెల్లడించారు. రోజువారీ ఖర్చులు కూడా గిట్టుబాటు కాని పరిస్థితుల్లో నష్టాలను తగ్గించు కోవడానికి థియేటర్ రన్ తాత్కాలికంగా ఆపడం తప్ప వేరే మార్గం లేదని ఆయన వాపోయారు. ఇలాంటి నిర్ణయం తీసుకోవడం బాధాకరమే అయినా తప్పడం లేదని మరికొంత మంది థియేటర్ యజమానులు చెప్పారు.

నష్టాలు వస్తున్నా మొండిగా నడుపుతున్నాం

అయితే తాము థియేటర్లను మూత వేయడం లేదని ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సుదర్శన్ థియేటర్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. నాలుగు షోలకు బదులుగా ఐదు షోలు వేయబోతున్నామని చెప్పారు. కొన్ని థియేటర్ల యజమానులు మాత్రమే ఈ నిర్ణయం తీసుకుని ఉండవచ్చన్నారు. జంట నగరాల్లో, ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్‌లో ఇలా థియేటర్లు మూత వేస్తున్న వారు ఎవరూ లేరన్నారు. నగర శివార్లు, తాలూకాలలో కొన్ని చోట్ల ఇలా చేస్తుండవచ్చన్నారు. సినిమాలు లేవని థియేటర్ మూత వేస్తే అది థియేటర్ రన్‌పై నెగిటివ్ ప్రభావం చూపే అవకాశాలు లేకపోలేదు, అందుకే మూతేయడం ఇష్టం లేక, కష్టమైనా నడుపుతున్నాం అని సంధ్య థియేటర్ మేనేజర్ మధుసూదన్ తెలిపారు. వీరి బాటలోనే మరి కొంతమంది థియేటర్ల యజమానులు కూడా తమ నిర్ణయాన్ని మార్చుకొని ప్రదర్శనలను కొనసాగించనున్నట్లు తెలిపారు. పెద్ద సినిమాలు రిలీజ్ అవ్వకపోయినా ప్రస్తుతానికి చిన్న సినిమాలనే ప్రదర్శిస్తామని చెబుతున్నారు.

కనీసం పదిమంది ఉండడం లేదు

కనీసం పదిమంది అయినా వస్తేనే షో వేస్తున్నాం. ఇటీవలే విడుదలైన ఒక సినిమాకు మూడు షోలు అలాగే వేశాం. నాలుగో షోకు అంతమంది జనం లేకపోవడంతో రద్దు చేశాం. మల్టీప్లెక్స్‌ల్లో కూడా ఇదే జరుగుతోంది. థియేటర్ దగ్గరకొచ్చాక షో బంద్ అనడంతో కొన్నిసార్లు ప్రేక్షకులతో గొడవలు అవుతున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో మల్టీప్లెక్స్‌లతో కలిపి 1900 స్క్రీన్లు ఉన్నాయి. దాదాపు అన్నింటిలోనూ ఇదే పరిస్థితి. మిడ్‌రేంజ్ సినిమాలకు కూడా నిర్మాతలు షేర్ గ్యారంటీలు, అడ్వాన్స్‌లు అడుగుతున్నారు. ఇన్ని ఇబ్బందుల మధ్య మేం రిస్క్ చేయాలని అనుకోవడం లేదు. నిర్మాతలు ముందుకు వచ్చి తగిన సహకారం అందిస్తే సినిమాలు ప్రదర్శిస్తాం.

-విజయేందర్ రెడ్డి,
తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్.

భార్యాభర్తల ఈగోల గోల



రాహుల్ విజయ్, శివానీ జంటగా నటించిన 'విద్య వాసుల అహం' వెబ్ సిరీస్ ఈ నెల 17న ఆహాలో స్ట్రీమింగ్ అవుతోంది. మణికాంత్ గెల్లి దర్శకత్వంలో మహేశ్ దత్తా, లక్ష్మి నవ్య నిర్మించారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో దర్శకుడు మాట్లాడుతూ .. కొత్తగా పెళ్లయిన విద్య, వాసు అహంకారాన్ని వీడి తమ కాపురాన్ని ఎలా చక్కదిద్దుకున్నారనే ఇతివృత్తంతో సిరీస్‌ను రూపొందించినట్లు చెప్పారు. ఇది కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అనీ, ఇందులోని నాలుగు పాటలను నాలుగు రకాలుగా సంగీత దర్శకుడు కల్యాణీ మాలిక్ కంపోజ్ చేశారని తెలిపారు. హీరోయిన్ శివానీని కూడా ఆయనే రికమెండ్ చేశారని మణికాంత్ గెల్లి చెప్పారు.

హీరో రాహుల్ మాట్లాడుతూ 'ఇదొక క్యూట్ ఈగోస్ ఫన్ ఫిల్మ్. హాయిగా ఫ్యామిలీతో కలసి చూస్తూ ఎంజాయ్ చెయ్యవచ్చు' అన్నారు.

'ఈ టీమ్‌తో నాకు రెండేళ్ల నుంచి అనుబంధం ఉంది. దర్శకుడు మణికాంత్ కథ చెప్పగానే హీరో ఎవరని అడిగాను. రాహుల్ విజయ్ అని చెప్పగానే హ్యాపీగా ఫీల్ అయ్యాను. ఈ ప్రాజెక్ట్ ఒప్పుకొన్న వారం రోజులకి 'కోట బొమ్మాళి' చిత్రం ఓకే అయింది. అలా రెండేళ్లుగా రాహుల్‌తోనే వర్క్ చేస్తున్నాను. ఏ మాత్రం ఈగో లేని వ్యక్తి' అని శివానీ చెప్పారు.

ట్రెండ్ సెట్ చేస్తుంది



'మంత్ర, మంగళ' లాంటి లేడీ ఓరియంటెడ్ చిత్రాలతో దర్శకుడిగా మంచి విజయాలను అందుకున్నారు ఓషో తులసిరామ్. ఈసారి ఆయన సైకో థ్రిల్లర్ చిత్రం 'దక్షిణ'తో ప్రేక్షకులను భయపెట్టేందుకు సిద్ధమవుతున్నారు. కల్ట్ కాన్సెప్ట్స్ మూవీ బేనర్‌పై అశోక్ షిండే ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'కబాలి' ఫేమ్ సాయిధన్సిక ఇందులో లీడ్ రోల్‌లో నటిస్తున్నారు. ఈ చిత్రం ట్రైలర్‌ను దర్శకుడు బుచ్చిబాబు సానా చేతుల మీదుగా యూనిట్ బుధవారం విడుదల చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఈ మధ్య కాలంలో నన్ను భయపెట్టిన ట్రైలర్ ఇదే. 'దక్షిణ' చిత్రంతో తులసిరామ్ గారు టాలీవుడ్‌కి మరో ట్రెండ్‌సెట్టర్ సైకో థ్రిల్లర్‌ను ఇవ్వబోతున్నారు' అని ప్రశంసించారు. నిర్మాత మాట్లాడుతూ "దక్షిణ' సినిమా ప్రేక్షకులకు సీట్ ఎడ్జ్ థ్రిల్‌ను ఇస్తుంది. తర్వాతేం జరుగుతుందో అనే ఉత్కంఠను ప్రేక్షకులు అనుభవిస్తారు, త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తాం" అని చెప్పారు.

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.
లేదా ఈ కింది యూఆర్ఎల్
https://ejyothy.com/6BEI2IA
లో చదవండి.


మంజులను పరామర్శిస్తున్న శ్రీకృష్ణదేవరాయలు, జంగా కృష్ణమూర్తి, కనపర్తి శ్రీనివాసరావు

ఓటమి భయంతోనే పిన్నెల్లి ఆటవిక చర్యలు

● ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు, ఎమ్మెల్సీ జంగా

గుంటూరు, మే 15(ఆంధ్రజ్యోతి): ఓటమి భయంతోనే ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డి ఆటవిక చర్యలకు పాల్పడు తున్నారని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ వర్గీయుల దాడిలో తీవ్రంగా గాయపడి గుంటూరులోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టీడీపీ కార్యకర్తలు షేక్ ఫిరోజ్, షేక్ సాజిద్ బాషా, కేతావతు రేఖ్యానాయక్, చేరెడ్డి మంజుల తదితరులను లావుతో పాటు ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు తదితరులు పరామర్శించారు. లావు మాట్లాడుతూ టీడీపీ ఏజెంట్‌గా కుర్చున్నందుకు ఒక మహిళను గొడ్డలితో మొఖంపై నరకటానికి చేతులెలా వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాకెట్ యుగంలోకి వెళుతున్న మనం, జగన్ ముఠా చేష్టలతో రాతి యుగంలోకి వెళుతున్నట్లుందని అన్నారు. అధికారంలో ఎవరున్నా కలిసిమెలసి అభివృద్ధి చేసుకోవాలసింది పోయి కక్షలు కార్పణ్యాలతో పోలీసు స్టేషన్లు, న్యాయస్థానాల చుట్టూ తిరగవలసిన ఖర్మ ఎందుకని అన్నారు. పిన్నెల్లి సోదరుల మాటలు విని ఇలాంటి దాడులకు పాల్పడితే, ప్రభుత్వం మారిన తరువాత తమ వాళ్ళను అదుపు చేయటం చంద్రబాబు చేతిలో కూడా ఉండదన్న విషయాన్ని వైసీపీ నేతలు గుర్తుంచుకోవాలన్నారు. కేవలం పోలీసు అధికారుల అసమర్థత, పక్షపాతం వల్లే పల్నాడులో దాడులు, దహనాలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెంటాలగ్రామంలో గొడవలు జరిగే అవకాశముందని ముందుగా జిల్లా పోలీసు అధికారులకు తెలిపినా ఎటువంటి చర్యలు చేపట్టలేదని అన్నారు. అవసరంలేని చోట ఎక్కువ మంది పోలీసులను పెట్టి, అవసరం ఉన్న చోట సిబ్బందిని లేకుండా చేసి దాడులు జరగటానికి కారణమైన అధికారులు, ప్రభుత్వం మారగానే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఇంత మారణ హోమం జరుగుతున్నా దానికి కారకులైన వైసీపీ రౌడీ మూకలను ఎందుకు అరెస్టు చేయటంలేదో డీజీపీ, ఎస్పీ సమాధానం చెప్పాలన్నారు. తమ కార్యకర్తలను కాపాడుకోవటానికి ఎంత దూరం వెళ్లటానికైనా తాను సిద్ధంగా ఉన్నానని తేల్చి చెప్పారు. ఆయన వెంట టీడీపీ నేతలు మన్నవ సుబ్బారావు, ధారునాయక్, మద్దిరాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

కారిడార్ బ్లాక్‌తో పలు రైళ్ల రద్దు

గుంటూరు, మే 15 (ఆంధ్రజ్యోతి): రోలింగ్ కారిడార్ బ్లాక్ కారణంగా గురువారం నుంచి పలు రైళ్లను రద్దుచేస్తున్నట్లు గుంటూరు డీఆర్ఎం ఎం.రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నెంబరు. 17282 నరసపూర్-గుంటూరు, నెంబరు. 17281 గుంటూరు -నరసపూర్, నెంబరు 17329 హుబ్లీ-విజయ వాడ, నెంబరు. 17251 గుంటూరు- కాచీగూడ రైళ్లను ఈ నెల 16 నుంచి 31వ తేదీ వరకు రద్దు చేస్తున్నామన్నారు. అలానే నెంబరు. 17330 విజయవాడ-హుబ్లీ, నెంబరు. 17252 కాచీగూడ -గుంటూరు రైళ్లను ఈ నెల 17 నుంచి జూన్ 1 వరకు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రయాణీ కులు గమనించాలని కోరారు.

భయం.. భయం

● జిల్లాలో కొనసాగుతున్న 144 సెక్షన్
● పట్టణాల్లో షాపులు మూయించిన పోలీసులు
● మాచర్ల, కారంపూడిల్లో అప్రకటిత కర్ఫ్యూ వాతావరణం
● గృహ నిర్బంధంలో ఎమ్మెల్యేలు కాసు, పిన్నెల్లి, గోపిరెడ్డి
● సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసు పికెట్లు
● పోలింగ్ సంఘటనలపై 20 కేసులు నమోదు


నరసరావుపేటలో మూతపడ్డ షాపులు


బందోబస్తు నిర్వహిస్తున్న సిబ్బందికి సూచనలు చేస్తున్న ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి

మాచర్లటౌన్, కారంపూడి, రెంటచింతల, నరసరావుపేట, మే 15: పోలింగ్ అనంతరం పల్నాడులో వైసీపీ మూకల దాడుల నేపథ్యంలో సామాన్య జనాలు భయం గుప్పిట్లో ఉన్నారు. జిల్లాలోని పలు పట్టణాలు, గ్రామాల్లో బుధవారం అప్రకటిత కర్ఫ్యూ వాతావరణం నెలకొంది. ఇళ్లలో నుంచి జనం బయటకు వచ్చేందుకు భయపడు తున్నారు. వందల సంఖ్యలో చేరిన రౌడీ మూకలు రాడ్లు, కర్రలతో సోమ, మంగళవారాల్లో పలు ప్రాంతాల్లో విధ్వంసాలకు దిగిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో జిల్లా అంతటా 144 సెక్షన్ కొనసా గుతుండగా.. ఎక్కడికక్కడ పోలీసు పికెట్లు ఏర్పాటు చేశారు. అయినా ఎప్పుడు ఏమి జరుగుతుందోనని అటు మున్సిపల్ పట్టణాలతో పాటు వివిధ గ్రామాల్లో ప్రజలు ఆందోళనలో ఉన్నారు. మంగళవారం రాత్రి నుంచి కొనసా గుతున్న 144 సెక్షన్‌ను తదుపరి ఉత్తర్వులు విడుదల చేసే వరకు అమలుచేస్తామని పోలీసుశాఖ ప్రకటించింది. మంగళ వారం రాత్రి నుంచి గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, పల్నాడు ఎస్పీ బిందుమాధవ్ మాచర్లలోనే మకాంవేసి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. నరసరావుపేటలోని గుంటూరు రోడ్డులో ఇనుప కంచెలను ఏర్పాటుచేసి రాకపోకలను నిలిపివేశారు. మాచర్ల, నరసరావుపేట, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, దాచేపల్లి, గురజాల పట్టణాల్లో దుకాణాలను పోలీసులు మూయించారు. 144వ సెక్షన్ అమల్లో ఉన్నంత వరకు దుకాణాలు తెరవవద్దని వ్యాపారులకు పోలీసులు సూచించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసు బలగాలు మోహరించాయి. ఎమ్మెల్యేలు కాసు మహేష్‌రెడ్డి, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డిలను హౌస్ అరెస్టు చేశారు. మాచర్ల, గురజాల, నరసరావుపేట నియోజకవర్గాలపై పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారిం చారు. నరసరావుపేట, మాచర్ల నియోజకవర్గాల్లో పోలింగ్ సంఘట నలపై 20 కేసులు నమోదు చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు అధికారులు, సిబ్బందిపై చర్యలకు ఉన్నతాధికా రులు రంగం సిద్ధం చేస్తున్నారు. ఈ మేరకు ఏడు గురిని గుర్తించినట్లు తెలిసింది.


వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్న పోలీసులు

అజ్ఞాతంలోకి ముఖ్య నేతలు ..

మంగళవారం వైసీపీ, టీడీపీ నేతల ఘర్షణలతో కారంపూడి భీతిల్లడంతో రాత్రి నుంచే 144 సెక్షన్ విధించారు. వ్యాపారులు దుకాణాలు మూసివేశారు. దీంతో బుధవారం వీధులు నిర్మానుష్యంగా మారాయి. పోలీసులు పట్టణానికి వచ్చి పోయే ప్రతి వాహనాన్ని తనిఖీ చేశారు. వైసీపీకి చెందిన సర్పంచ్ భర్త తేజానాయక్, వలంటీర్ ప్రసాద్, చికెన్‌కొట్టు రాము, వెల్డింగ్‌షాపు యాసిన్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ, మైనార్టీ నేత రబ్బాన్ బాజి, షేక్‌నన్నేసా, సినిమాహాల్ ఆపరేటర్ పలిశెట్టి కొండలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చింతపల్లికి చెందిన నలుగురు టీడీపీ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నప్పటికీ వారిని ఎక్కడికి తరలించారో తెలియలేదు. మంగళవారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ఒప్పిచర్లకు చెందిన వైసీపీ నేతలు పెద్ద కాల్వదాటి వాహనాల్లో పారిపోయారు. సీఐ నారాయణస్వామిపై దాడి చేసిన వైసీపీ నేత కొమెర అంకారావుకోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈక్రమంలో ఇరుపార్టీల నేతలు పలువురు అజ్ఞాతంలోకివెళ్లిపోయారు.

సంయమనంతో వ్యవహరించాలి : ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి

ప్రజలంతా సంయమనంతో వ్యవహరించాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి కోరారు. బుధవారం ఆయన రెంటచింతలను సందర్శించారు. ముందుజాగ్రత్త చర్యగా దుకాణాలను మూసివేయించారు. విధి నిర్వహణలో ఉన్న సీఆర్పీఎఫ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజలు పుకార్లను నమ్మవద్దని, తమకు తెలిసిన సమాచారాన్ని పోలీసులకు చెప్పాలన్నారు. సంఘ విద్రోహ శక్తులను చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఐజీ వెంట ఏఎస్పీ రమణమూర్తి తదితరులు ఉన్నారు.


నిర్మానుష్యంగా మారిన కారంపూడిలోని ప్రధాన రహదారి

పోలీసు వలయంలో మాచర్ల ..

మాచర్ల నియోజకవర్గంలో మంగళవారం జరిగిన ఘటనల నేపథ్యంలో పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు. మంగళవారం రాత్రి నుంచి పోలీసులు పట్టణాన్ని చుట్టుముట్టి అదుపులోకి తీసుకున్నారు. పట్టణంలో 800 మంది ఆర్‌పీఎఫ్, సీఎస్ఎఫ్, ఎస్‌పీఎఫ్, ఏపీఎస్పీ, సివిల్ పోలీసులు మొహరించారు. అల్లరి మూకలను కట్టడి చేసేందుకు అదనపు పోలీసు బలగాలను రప్పించారు. పట్టణంలో నెహ్రూనగర్, బస్టాండ్ సెంటర్, పార్కు సెంటర్, పురపాలక సంఘం కార్యాలయ ప్రధాన రహదారి, రింగురోడ్లలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వచ్చి పోయే వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ముఖ్య నేతల గృహాల వద్ద పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నారు. అనుమానం ఉన్న గృహాల్లో పోలీసులు తనిఖీ చేపట్టారు. ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నివాసం సమీపంలోని ప్రతి గృహాన్ని జల్లెడ పట్టగా గాజు సీసాలు, ఖాళీ బీరు బాటిళ్లు, రాడ్లు, కర్రలు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ఎస్పీ బిందుమాధవ్, ఏఎస్పీ నాగేశ్వరరావు, గురజాల డీఎస్పీ పల్లపురాజు, ట్రైనీ డీఎస్పీ జగదీష్, సీఐలు భక్తవత్సలరెడ్డి, కిష్టయ్య, సింగయ్య, సురేష్, బ్రహ్మయ్య, నారాయణస్వామితోపాటు మరో ఆరుగురు సీఐలు, 25 మంది ఎస్‌లు శాంతి భద్రతలను పర్యవేక్షణలో ఉన్నారు.

పోలీసు పికెట్లు.. కేసులు

నకరికల్లు మండలంలో ఎన్నికలరోజు అల్లర్లు జరిగిన రూపెనగుంట్ల, చీమలమర్రి గ్రామాలతో పాటు సమస్యాత్మక గ్రామాలైన కుంకలగుంట, చేజర్ల గ్రామాల్లో స్పెషల్ ఫోర్స్‌తో పికెట్ ఏర్పాటు చేశారు. 26 మందిపై కేసులు నమోదు చేసినట్టు సత్తెనపల్లి రూరల్ సీఐ రాంబాబు తెలిపారు. వినుకొండ నియోజకవర్గంలో నూజెండ్లలో జరిగిన ఘర్షణలను నివారించేందుకు రెండో రోజు బుధవారం పోలీసు పికెట్లను కొనసాగించారు. మంగళవారం జరిగిన దాడులకు సంబంధించి 70 మందిపై కేసులు నమోదు చేసినట్టు ఎస్ఐ లక్ష్మీనారాయణరెడ్డి తెలిపారు. ఇరు వర్గాలకు చెందిన నాయకులకు పోలీసు స్టేషన్‌లో కౌన్సెలింగ్ నిర్వహించారు.


నరసరావుపేటలోని గుంటూరు రోడ్డులో ఏర్పాటు చేసిన ఇనుప కంచె

టీడీపీ కార్యకర్తల జోలికొస్తే ఊరుకోం

● ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ హెచ్చరిక


సమావేశంలో మాట్లాడుతున్న ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్

పొన్నూరుటౌన్,మే15: టీడీపీ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని పొన్నూరు నియోజకవర్గ కూటమి అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ హెచ్చరించారు. బుధవారం టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో నరేంద్ర మాట్లాడుతూ.. ఓటమి భయంతోనే వైసీపీ నేతలు దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎన్నికల్లోవచ్చిన ప్రజాస్పందన ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో జగన్‌రెడ్డి అరాచకాలను అంతం పలికేందుకు ప్రజలు కసిగా ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద అసౌకర్యంగా ఉన్నప్పటికి గంటల తరబడి వేచివుండి క్యూలైన్లలో నిలబడి ఓటు హక్కు వినియోగించుకోవటం వైసీపీ ప్రభుత్వంపై ఉన్న ప్రజాగ్రహానికి నిదర్శనంగా పేర్కొన్నారు. సౌకర్యాలు మెరుగ్గా ఉంటే పోలింగ్ శాతం మరింత పెరిగే అవకాశం ఉండేదన్నారు. గ్రామస్థాయి నుంచి సమన్వయంతో పనిచేయటం వల్ల ఎన్నికల ఫలితాలు ఊహించని స్థాయిలో ఉంటాయన్నారు. కొత్త ప్రభుత్వంలో అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్లటంలో కూటమి శ్రేణులు విజయవంతం అయ్యారని అభినందించారు. ఎన్నికల కోడ్ కన్న ముందే నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి వెళ్లి ప్రతి తలుపు తట్టి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు. ప్రజలు తెలియజేసిన ప్రతి సమస్యను నివేదికగా రూపొందించి నూతన ప్రభుత్వంలో పరిష్కరిస్తామని తెలిపారు. పోలింగ్ సందర్భంగా వైసీపీ నాయకులు కవ్వింపు చర్యలకు పాల్పడినప్పటికి టీడీపీ ఏజెంట్లు పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేలా సమన్వయంతో వ్యవహరించారని కొనియాడారు. కొన్ని గ్రామాల్లో అధికార పార్టీ నేతలు తప్పుడు ఫిర్యాదులు చేసి అధికారులను తప్పు దోవ పట్టించారని ఆరోపించారు. వైసీపీ అభ్యర్థి చింతలపూడి గ్రామంలో పోలింగ్ బూత్‌లోకి ప్రవేశించి అలజడి సృష్టించటానికి ప్రయత్నించారని ఆరోపించారు. పొన్నూరులో టీడీపీ రిగ్గింగ్ చేసినట్లు సజ్జల రామకృష్ణారెడ్డి తప్పుడు ఆరోపణలు చేయటం నిరాశ, నిస్పృహలకు నిదర్శనం అన్నారు. వైసీపీకి చెందినవారు అనమర్లపూడి గ్రామంలో దళితులను కులం పేరుతో దూషించి కొట్టారని, టీడీపీకి ఓటు వేయలేదని, విద్యుత్ సరఫనా నిలిపివేసి దాడులు చేసారని ఆరోపించారు. పల్నాడు, చంద్రగిరి ప్రాంతాలో జరుగుతున్న దాడులు చూస్తుంటే పోలీసులు ఉన్నారా లేరా అని అనుమానం కలుగుతందన్నారు. త్వరలోనే కూటమి ప్రభుత్వం ఏర్పడుతుందని నరేంద్ర ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఈవీఎంల భద్రత పెంచాలి...

స్ట్రాంగ్ రూమ్‌లో ఈవీఎంల భద్రతపై పొన్నూరు కూటమి అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ముకేష్ మీనాకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద సీఎం భద్రతా సిబ్బంది భేటీ అయిన విషయాన్ని ఫిర్యాదులో పేర్కొన్నారు,. ఈ నెల 14న నాగార్జు యూనివర్సిటీలో సీఎం భద్రతా సిబ్బంది భేటీ అవటం నిబంధనలకు విరుద్ధం అన్నారు. ఈ సమావేశంలో సిద్ధం పోస్టర్లను ప్రదర్శించారని, వైసీపీ నాయకులు కూడా పాల్గొన్నట్లు ఆరోపించారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద భద్రతను పెంచాలని కోరారు. ఓటమి భయంతో వైసీపీ కుట్రలకు పాల్పడే అవకాశం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సామినేని కోటేశ్వరరావు, పాల్గొన్న పాలకవర్గ సభ్యులు

వసతిగృహ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

గుంటూరు(తూర్పు),మే15: గుంటూరు, బృందావన్‌గార్డెన్స్‌లోని కమ్మ బాలికల వసతి గృహంలో ప్రవేశాల కోసం 2024-25 విద్యా సంవత్సరానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కమ్మ జన సేవా సమితి అధ్యక్షుడు సామినేని కోటేశ్వరరావు తెలిపారు. బుధవారం వసతి గృహ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదవ తరగతి, ఆపై చదువుతున్న పేద, ప్రతిభ కల్గిన విద్యార్థినులు ఈ ప్రవేశాలకు అర్హులన్నారు. దేశంలో ఎక్కడి నుంచైనా దరఖాస్తు చేసుకోవచ్చాన్నారు. గురువారం నుంచి ఈ నెల 25 వరకు ప్రవేశాల ప్రక్రియ జరుగుతుందన్నారు. దరఖాస్తులను వసతిగృహంలో గాని 'డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. కమ్మజన సేవా సమితి. కామ్'అనే వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని వివరించారు. పూర్తిచేసిన దరఖాస్తులను, ఇతర సర్టిఫికెట్స్ జత పరిచి ఈనెల 27వ తేదిలోపు వసతిగృహంలో నేరుగా అందజేయాలన్నారు. వచ్చిన దరఖాస్తులనుపరిశీలించి అర్హుల జాబితాను ఈనెల 31వ తేదీన కార్యాలయంలోని నోటీసు బోర్డుపై, వైబ్‌సైట్‌లో పొందుపరుస్తామన్నారు. ఎంపికైన వారు జూన్ 1 నుంచి 5వతేదీ లోపు వసతిగృహంలో ప్రవేశాలు కల్పిస్తామన్నారు. అంతేగాక 10వ తరగతిలో ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రతిభ చూపిన విద్యార్థినులకు ఒక్కొక్కరికి రూ.7వేలు చొప్పున కుల, మతాలకు అతీతంగా ఉపకారవేతనాలు అందజేస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 0863-2355471, 2260666,2377666 నంబర్లును సంప్రదించాలని సూచించారు. సమావేశంలో పాలకవర్గ సభ్యులు ఘంటా పున్నారావు, గోరంట్ల పున్నయ్య చౌదరి, కన్నెగంటి బుచ్చయ్య చౌదరి, వడ్లమూడి నాగేంద్ర. గుంటుపల్లి కోటేశ్వరరావు, వడ్లమూడి శివరామకృష్ణయ్య, రాయపాటి గోపాలకృష్ణ, పెద్ది సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ అథ్లెటిక్స్ పోటీల్లో పతకాల పంట


రేష్మి


మొహిద్దీన్

గుంటూరు(తూర్పు), మే 15: ఒరిస్సా భువనేశ్వర్‌లో జరిగిన 27వ జాతీయ సీనియర్ ఫెడరేషన్ కప్ అథ్లెటిక్స్ పోటీల్లో నగరానికి చెందిన క్రీడాకారులు పతకాల పంట పండించారు. జావలిన్ త్రో మహిళా విభాగంలో కె.రేష్మి 54.75 మీటర్లు దూరం విసిరి బంగారు పతకం, హై జంప్ పురుషుల విభాగంలో మొహిద్దీన్ 2.05 మీటర్లు ఎత్తు దూకి కాంస్య పతకం కైవసం చేసుకున్నారు. గతంలో బెంగళూరులో జరిగిన గ్రాండ్‌పిక్స్ అథ్లెటిక్స్ పోటీలలో కూడా రేష్మి బంగారు పతకం సాధించారు. పతకాలు సాధించిన క్రీడాకారు లను అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ జిల్లా చైర్మన్ జీ.శేషయ్య, కార్యదర్శి జీవీఎస్ ప్రసాదు, ప్రముఖ పారిశ్రామికవేత్త టీ.అరుణ్‌కుమార్, ఏఐసీసీ కార్యదర్శి గారా ఉషారాణితో పాటు పలువురు అభినందించారు.

హత్యకు గురైన వ్యక్తి తల లభ్యం

రేపల్లె, మే 15: రౌడీషీటర్ యరగళ్ళ సుబ్బారావు తల లభ్యమైందని పట్టణ సీఐ నజీర్‌బేగ్ తెలిపారు. బుధవారం పట్టణంలోని 18వవార్డు జగనన్న కాలనీ శివారు ప్రాంతంలో రౌడీషీటర్ యరగళ్ళ సుబ్బారావు హత్య చేసిన ప్రాంతాన్ని క్లూస్‌టీమ్ పరిశీలించింది. సుబ్బారావును హత్య చేసిన దుండగులు సమీపంలోని పిల్లకాలువ వద్ద పడవేసిన తలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. క్లూస్‌టీమ్ సంఘటన స్థలంలో వారు తాగిన మద్యం బాటిల్స్ వాటర్ బాటిల్స్‌ను పరిశీలించి వేలిముద్రలను సేకరించిందని తెలిపారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలోని మృతదేహాన్ని పరిశీలించారు. వైద్యులు పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించామని సీఐ తెలిపారు. ముగ్గురు మీద భార్య శివపార్వతి ఫిర్యాదు చేసిందని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.


ప్రమాద వివరాలు తెలుసుకుంటున్న మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలి

● మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట అర్బన్, మే15: చిలకలూరిపేట మండలం ఈవూరివారి పాలెం వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.25 లక్షలు చొప్పున పరిహారం ఇవ్వాలని మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నాయకులు ప్రత్తిపాటి పుల్లారావు డిమాండ్‌చేశారు. మంగళవారం రాత్రి ఈవూరివారి పాలెం రోడ్డు వద్ద ప్రమాద స్థలిని ప్రత్తిపాటి బుధవారం పరిశీలిం చారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను అక్కడి వారిని అడిగి తెలుసుకున్నారు. ఇంత దారుణమైన ప్రమాదాన్ని తాను గతంలో ఎప్పుడూ చూడలేదన్నారు. మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఈ ప్రమాదానికి కారణం బైపాస్ పనులుచేస్తున్న కాంట్రాక్టర్ ముందస్తు జాగ్రత్తలు తీసుకోక పోవటమేనని, బైపాస్ వారు సైడు రోడ్డు నుంచి మెయిన్ రోడ్డులోకి వెళ్ళే వాహనాలకు ఇండికేషన్ జాగ్రత్తలు, హెచ్చరిక బోర్డులు లేకుండా చేశారని అన్నారు. గుత్తేదారులు, అధికారుల నిర్లక్ష్యం, బాధ్యతా రాహిత్యంతోనే ఆరుగురు ప్రాణాలు గాలిలో కలసి పోయాయన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మృతుల కుటుం బాలకు ప్రత్తిపాటి సానుభూతి, సంతాపం తెలిపారు.

రాజధాని విచ్ఛిన్నకారులు ఇక కనుమరుగే..

● జగన్‌రెడ్డి మూడు ముక్కలాట ఇక ముగిసినట్లే ..
● 1611వ రోజుకు చేరుకున్న రైతుల ఆందోళనలు, నిరసనలు


బిల్డ్ అమరావతి అంటూ వెంకటపాలెం ధర్నా శిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు

తుళ్లూరు, మే15: రాష్ట్ర రాజధాని అమరావతిని నాశనం చేయాలనుకున్న వైసీపీ పాలకులు ఈ ఎన్నికలలో కనుమరుగు అవటం ఖాయమని రాజధాని అమరావతి నిర్మాణం కోసం 33 వేల ఎకరాల భూములు త్యాగం చేసిన రైతులు స్పష్టంచేశారు. అరాచక ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నటికి విశ్వసించరన్నారు. బిల్డ్ అమరావతి సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు రైతు కూలీలు , మహిళలు ధర్నా శిబిరాలు, ఇళ్ల వద్ద నుండి చేస్తున్న ఆందోళనలు, నిరసన దీక్షలు బుధవారం నాటికి 1611వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు రైతులు, మహిళలు మాట్లాడారు. రైతులను ఇబ్బంది పెట్టిన వారి మనుగడ ప్రశ్నార్థకంగా మిగిలిపోయిందన్నారు. సీఎం జగన్‌రెడ్డి ఆడిన మూడు ముక్కలాటతో రాష్ట్ర ప్రగతి లేకుండా పోయిందన్నారు. అదే అమరావతి అభివృద్ధిని కొనసాగించి ఉంటే ఐదు కోట్ల మంది తెలుగు ప్రజల జీవితాలు ఆశాజనకంగా ఉండేవన్నారు. విజనరికి ప్రిజనరికి మధ్య జరిగిన ఈ ఎన్నికలలో అభివృద్ధి, సంక్షేమాన్ని సుసాధ్యం చేసే చంద్రబాబు నాయుడికే ఓటు పడిందని స్పష్టం చేశారు. జగన్‌రెడ్డి మూడు రాజధానులని ప్రజలను మభ్యపెట్టి సొంత ప్రయోజనం పొందాలనుకున్నాడన్నారు. చివరికి ఆయన మనుగడే లేకుండా పోయే పరిస్థితులు వచ్చాయని పేర్కొన్నారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. బిల్డ్ అమరావతి, జై ఆంధ్రప్రదేశ్ అంటూ దీపాలు వెలిగించి నినాదాలు చేశారు. రాజధాని 29గ్రామాలలో ఆందోళనలు కొనసాగాయి.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.40 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	155, 164,175
చికెన్ విత్ స్కిన్	300.00
చికెన్ స్కిన్ లెస్	310.00

పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు

అబద్ధాల కోరు అంబటి రాంబాబు

● టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చౌట శ్రీనివాసరావు

సత్తెనపల్లి, మే 15: మంత్రి అంబటి రాంబాబు అబద్ధాల కోరు అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చౌట శ్రీనివాసరావు, టీడీపీ నేతలు అన్నారు. బుధవారం కన్నా లక్ష్మీనారాయణ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన ఓటమిని అంగీకరించ లేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. టీడీపీ నేతలు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టించాలని ప్రయత్నిస్తున్నారన్నారు. కిరాయి మూకలతో పోలింగ్ బూత్‌లను ఆక్రమించే ప్రయత్నం చేశారన్నారు. టీడీపీ కార్యకర్తలు, నేతలు ఎక్కడికక్కడ అడ్డుకున్నారన్నారు. టీడీపీ పల్నాడు జిల్లా అధికారి పూజల వెంకట కోటయ్య మాట్లాడుతూ మంత్రి అంబటి రాంబాబు ఓటమి భయంతో పోలీసుల పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. ముప్పాళ్ళ మండలం చాగంటివారి పాలెంలో పోలింగ్ బూత్‌ను ఆక్రమించుకొని అంబటి రిగ్గింగ్‌కు పాల్పడుతుంటే అటుగా వచ్చిన కన్నా అంబటి దౌర్జన్యాలను అడ్డుకోవటం జరిగిందన్నారు. నియోజక వర్గంలో టీడీపీ కార్యకర్తల పై పథకం ప్రకారం అంబటి దాడులు చేయించారన్నారు. ఓటమి భయంతోనే అంబటి ఇలాంటి దాడులకు పాల్పడ్డారన్నారు. అంబటి ఓటమి ఖాయమని ఆయన తెలిపారు. ఆయనతో పాటు నాయకులు డీ బాపయ్య చౌదరి, అంచుల నరసింహారావు ఉన్నారు.

ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి హౌస్ అరెస్టు

పిడుగురాళ్ల, మే15: ఎన్నికల అనంతరం గురజాల నియోజకవర్గంలో పలుచోట్ల జరిగిన గొడవలతో పోలీసుశాఖ ముందస్తు చర్యలు చేపట్టింది. కారంపూడి మండల కేంద్రంలో బుధవారం ఎమ్మెల్యే పిన్నెల్లి సోదరుడు వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ మూకలు చెలరేగిపోయారు. మాచవరం మండలం కొత్తగణేషునిపాడు గ్రామంలో మంగళవారం వైసీపీ నేతలు అనిల్ కుమార్‌యాదవ్, కాసు మహేష్‌రెడ్డి ఆధ్వర్యంలోనే వైసీపీ శ్రేణులు టీడీపీ నేతల ఇళ్లపై రాళ్లు రువ్వి గ్రామంలోనూ వీరంగం సృష్టించారు. ఎన్నికల కమిషన్ అదేశాలతో పోలీసులు బుధవారం ఉదయం నరసరావుపేటలో ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డిని హౌస్ అరెస్టు చేశారు.

నేల బావిలో యువకుడి మృతదేహం

క్రోసూరు, మే 15: మండలంలోని విప్పర్ల ఎస్సీ కాలనీ నేలబావిలో యువకుడి మృతదేహం నీటిపై తేలటాన్ని స్థానికులు బుధవారం ఉదయం గుర్తించారు. మృతదేహం కాలనీకి చెందిన చిలకా దీనరాజుదిగా గ్రామస్థులు కనుగొన్నారు. మూడు రోజుల నుంచి ధీనరాజ్ కన్పించకుండా పోవడంతో బంధువులు వెతుకుతూ ఉన్నారు. ఈ క్రమంలో మృతదేహం బావి నీటిలో తేలియాడటాన్ని గ్రామస్థులు గుర్తించారు. మృతుడికి నాలుగు నెలల గర్భిణి అయిన భార్య పవిత్ర, మోక్షిత అనే పాప ఉన్నారు. భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవని స్థానికులు చెపుతున్నారు. ధీనరాజ్ మృతి ఆత్మహత్యా లేక ప్రమాదమా అన్న సందేహాలు వ్యక్త మవుతున్నాయి. క్రోసూరు పోలీసులు సంఘటనా స్థలాన్ని సందర్శించి, కుటుంబీకుల, స్థానికులు సమాచారం మేరకు వివరాలు నమోదు చేసుకున్నారు.

దేవాలయ ప్రాంగణంలో

వ్యాపారాల నిర్వహణకు 20న వేలం

క్రోసూరు, మే 15 : అచ్చంపేట మండలం ఓర్వకల్లు గ్రామంలో వేంచేసిన గంగాదేవి పేరంటాలమ్మ దేవాలయ ప్రాంగణంలో ఏడాది పాటు వివిధ వ్యాపారాలు నిర్వహించుకొనేందుకు హక్కులకోసం ఈనెల 20న వేలం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి గాదె రామకోటిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. క్రోసూరులోని వీరభద్ర స్వామి దేవస్థానంలో ఉదయం 10 గంటలకు వేలం ప్రారంభ మవుతుందన్నారు. ప్రతి పాటకు విడి విడిగా రూ.20వేలు దరావత్తు ముందుగా చెల్లించాల్సి ఉంటుందని, వేలంలో హెచ్చు పాట దారుడికి ఈ సంవత్సరం జూన్ 12 నుంచి వచ్చే సంవత్సరం జూన్ 11 వరకు హక్కులు కల్పించనున్నట్లు తెలిపారు. హిందువులు మాత్రమే పాటలో పాల్గొనటానికి అర్హులని, పూర్తి వివరాలకు దేవాదాయశాఖ కార్యాలయం, 9182960378 ఫోన్ నంబరులో సంప్రదించాలని సూచించారు.

గుండె పోటుతో నిండు గర్భిణి మృతి



విజయలక్ష్మి(ఫైల్ ఫోటో)

క్రోసూరు, మే15 : మండల కేంద్రం క్రోసూరుకు చెందిన నిండు గర్భిణి కాగితాల విజయలక్ష్మి(20) బుధవారం గుండెపోటుతో మరణించినట్లు బంధువులు తెలిపారు. కాన్పు కోసం నరసరావుపేట ఆస్పత్రికి తీసుకు వెళ్తుండగా మార్గమధ్యంలో గుండె పోటు వచ్చి వెంటనే మరణించిందని వారు తెలిపారు. ఆమెకు ఇప్పటికే చంటి పాప ఉందని తెలియ జేశారు. ఆయన కుటుంబ సభ్యులను పెదకూరపాడు నియోజకవర్గ టీడీపీ ఉమ్మడి అభ్యర్థి బాష్యం ప్రవీణ్ పరామర్శించారు. టీడీపీ నాయకులు కాంద్రు కాశయ్య కుటుంబసభ్యులకు ఆర్థికసాయం అందజేశారు. టీడీపీ నాయకులు నలజాల కోటేశ్వరరావు, మన్నెం శ్రీనివాస రావు, వల్లాల రామాంజనేయులు, దుద్దుల యోహాన్, డీ సాంబశివరావు తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

యడ్లపాడు, మే 15 : యడ్లపాడు మండలం తిమ్మాపురం జీపీ ఆయిల్ మిల్లు సమీపంలోని ఖాళీ స్థలంలో ఓ గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని పోలీసులు బుధవారం గుర్తించినట్లు ఎస్ఐ శ్యామ్యూల్ రాజీవ్‌కుమార్ తెలిపారు. మృతురాలి వయస్సు సుమారు 30 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉంటుందని, ఎర్రటి ప్యాంటు, నలుపు, తెలుపు రంగుల డిజైను కలిగిన టాప్ ధరించి ఉందన్నారు. రెండు రోజుల క్రితం మృతి చెంది ఉండవచ్చని, అనుమానాస్పద మృతిగా కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతురాలిని గుర్తించి వివరాలు తెలిసినవారు చిలకలూరిపేట రూరల్ సీఐ 9440796268, యడ్లపాడు ఎస్ఐ 944079 6256 నంబర్లను సంప్రదించాలని ఎస్ఐ శ్యామ్యూల్ రాజీవ్‌కుమార్ కోరారు.

ఆటో ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

కొండ్రముట్ల (ఈపూరు), మే 15: ముందువెళ్తున్న ఆర్టీసీ బస్సును తప్పించే క్రమంలో ఆటో బోల్తాపడి ఇద్దరికి గాయాలైన ఘటన మండలంలోని కొండ్రముట్ల సమీపంలో బుధవారం జరిగింది. బోడెపూడివారిపాలెం నుంచి వినుకొండ వెళ్తున్న ఆటో హైదరాబాద్ నుంచి పొదిలి వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఓవర్‌టేక్ చేయబోయి పక్కనే పొలాల్లోకి దూసుకెళ్ళి బోల్తాకొట్టింది. ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న దారా సుజాతకు తీవ్రగాయాలు కాగా ఏసుకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను బంధువులు ఆస్పత్రికి తరలించారు.



వైసీపీ నేతల దాడిలో గాయపడి గుంటూరులోని ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్న జనసేన నేత రాడ్ల శ్రీనివాసరావును పరామర్శిస్తున్న తెలుగు మహిళ పట్టణ అధ్యక్షురాలు యెలినేడి లక్ష్మీతులసి, తెలుగు యువత పట్టణ మాజీ అధ్యక్షుడు యెలినేడి శ్రీనివాసరావులు - సత్తెనపల్లి

జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్

● సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసుల ఆంక్షలు
● మూడు రోజుల పాటు కొనసాగే అవకాశం
● అత్యవసర సేవలు మినహా.. ఇతర దుకాణాలు మూత
● పోలీసుల అదుపులో పలువురు.. కొందిరిపై బైండోవర్



పిడుగురాళ్లలో మూతపడిన దుకాణాలు

పిడుగురాళ్ల, మే 15: ఎన్నికల అనంతరం గురజాల నియోజక వర్గంలో పలు చోట్ల వైసీపీ మూక అల్లర్లుకు, టీడీపీ నేతల, శ్రేణుల ఇళ్లపై దాడులకు తెగబడ్డారు. మాచవరం మండలం కొత్తగణేషునిపాడు, దాచేపల్లి మండలం తంగెడ గ్రామంలో వైసీపీ నేతలు బీభత్సం సృష్టించారు. గొడవలు ఎక్కువవుతాయనే సమాచారంతో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలీసులు పల్నాడుజిల్లా మొత్తం 144 సెక్షన్ అమల్లోకి తీసుకువచ్చారు దీంతో నియోజక వర్గంలోని పిడుగురాళ్ల, దాచేపల్లి, గురజాల పట్టణాలతో పాటు సమస్యాత్మక గ్రామాల్లో పోలీసులు ఆంక్షలు విధించారు. నియోజక వర్గ పరిధిలో ఎక్కడ గొడవలు జరగకుండా చర్యలుచేపట్టారు. ఇద్దరు, ముగ్గురు మించి గుమ్మిగూడ వద్దని విస్తృత ప్రచారం నిర్వహించారు. అత్యవసర విభాగాలు మినహ మిగిలిన వర్తక, వ్యాపార, సముదాయాలన్నింటినీ మూసి వేయించారు. మూడు రోజులు పాటు ఆంక్షలు కొనసాగుతాయని తెలిపారు. దీంతో నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాలన్నీ నిర్మాను ష్యంగా మారాయి.



నిర్మానుష్యంగా పిడుగురాళ్ల ప్రధాన రహదారి

సత్తెనపల్లి: పట్టణంలో ముందుజాగ్రత్త చర్యగా అన్ని వ్యాపార దుణాలను పట్టణ సీఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసులు మూసేయించారు. కలెక్టర్ ఆదేశాలమేరకు మూడు రోజుల పాటు అన్ని వ్యాపార సంస్థలు మూసివేయాలని, ప్రధాన కూడళ్లలో నలు గురికిమించి గుమ్మికూడదని, ఎన్నికల అనంతర పరిస్థితుల దృష్ట్యా శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసుశాఖకు సహకరించాలని ప్రజ లను కోరారు. పట్టణంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులతో బందోబస్తు నిర్వహించారు. ఆయనతో పాటు ఎస్ఐ సంధ్యా రాణి ఉన్నారు.

అమరావతి: ఎన్నికలకమిషన్ ఆదేశాలమేరకు పోలీసు ఉన్నతాధికారులు అమరావతిలో 144 సెక్షన్ విధించారు. బుధవారం మధ్యాహ్నం నుండి దుకాణాలు మూయించి ప్రజలు గుమికూడకుండా చర్యలు తీసుకున్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని టీడీపీ, వైసీపీ, బీజేపీ నేతలను ఆదుపులోకి తీసుకుని బైండోవర్ చేశారు. మరికొందరు గ్రామాలు వదలి ఇతర ప్రాంతా లకు వెళ్లిపోయారు. మూడు రోజుల పాటు 144 సెక్షన్ అమలులో ఉంటుందని సీఐ బ్రహ్మం తెలిపారు.

గురజాలటౌన్: గురజాలలో మరో రెండు రోజుల పాటు 144 సెక్షన్ అమలులో ఉంటుందని గురజాల సీఐ బాలకృష్ణ బుధవారం తెలిపారు. ఎన్నికల సమయంలో తలెత్తిన గొడవల వలన గురజాలలో కూడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 144 సెక్షన్ విధించామన్నారు. పట్టణంలోని వ్యాపార దుకాణాలు మూతపడ్డాయి. గుంపులుగా సంచరించవద్దని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

144 సెక్షన్ బార్ అండ్ రెస్టారెంట్లకు వర్తించదా..?

144 సెక్షన్ అమలు నేపథ్యంలో గురజాల పట్టణంలోని అన్ని దుకాణాలను మూసివేయించిన అధికారులు బార్ అండ్ రెస్టారెంట్లను మాత్రం మూసివేయించ లేదు. యువత రెస్టారెంట్లకు చేరుకొని ఫూటుగా మద్యం తాగి గొడవలకు దిగుతున్నారు. అల్లర్లకు తీవ్రతరంచేసే బార్‌అండ్ రెస్టారెంట్లను మూసివేయించక పోవడంపై పట్టణ ప్రజలు పలు విమర్శలు చేస్తున్నారు.

క్రోసూరు: మండలంలోని అన్ని గ్రామాల్లో 144 సెక్షన్ కింద నిషేదాజ్ఞలు విధిస్తున్నట్లు క్రోసూరు ఎస్ఐ మహమ్మద్ షఫీ తెలియ జేశారు. ఈ మేరకు అన్ని గ్రామాల్లోను మైకుల ద్వారాప్రచారం చేయిం చారు. క్రోసూరులో బుధవారం ఉదయం 10గంటల నుంచి దుకాణాలన్నీ మూసివేశారు. దొడ్లేరు గ్రామం లోనూ షాపులన్నింటినీ బంద్‌చేశారు. రెండు రోజులపాటు నిషేదా జ్ఞలు కొనసాగుతాయని, ఎటువంటి వ్యాపార కార్యకలాపాలు కొన సాగించకూడదని, గుంపులుగా సంచరించటం, సభలు, సమావేశాలు నిర్వహించటం చేయరాదని పోలీసులు హెచ్చరించారు.

పెదకూరపాడు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో అక్కడక్కడ ఘర్షణలు జరుగుతన్న కారణంగా జిల్లావ్యాప్తంగా 144 సెక్షన్ అమలవుతోందని పెదకూరపాడు ఎస్ఐ వీ. వెంకటరావు తెలిపారు. ఈ క్రమంలో పెదకూరపాడు మండలంలోనూ 144 సెక్షన్ అమల్లో ఉందని, ప్రజలు గుంపులుగా తిరగరాదని అన్నారు.



సత్తెనపల్లిలో పట్టణంలో బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు,



సత్తెనపల్లి పట్టణంలో మూసివేసిన దుకాణాలు

మహిళలే నిర్ణేతలు !

● ఓటు వినియోగంలో మహిళలదే పైచేయి..

పెదకూరపాడు, మే 15: సార్వత్రిక ఎన్నికల్లో పెదకూరపాడు నియోజక వర్గంలో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఎప్పుడూ పార్టీపై అభిమానంతో ఓటేసిన ఓటర్లు ఈసారి భిన్నంగా కన్పించారు. దూర ప్రాంతాల నుంచి భారీగా తరలి వచ్చి మరి ఓట్లు వేశారు. వీరిలో మహిళామణులు ఎక్కువగా ఉండటం గమనార్హం.

పెదకూరపాడు నియోజక వర్గంలోని బెల్లంకొండ మండలంలో 12,009 మంది మహిళలు ఓటు హక్కు వినియోగించుకోగా 11, 939 మంది పురుషులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. అచ్చంపేట మండలంలో 23,897 మంది మహిళా ఓటర్లు ఓటు వేయగా 23,390 మంది పురుషులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ మండలంలో 499 మంది మహిళలు అధికంగా ఓట్లను వేశారు. క్రోసూరు మండలంలో 23,218 మంది మహిళలు ఓటు హక్కును వినియోగించు కోగా 22,749 మంది పురుషులు ఓటు వేశారు. ఈ మండలంలో 469 మంది మహిళలు అధికంగా ఓటు వేశారు. అమరావతి మండలంలో 26,836 మంది మహిళలు ఓట్లు వేయగా 24,975 మంది పురుషులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ మండలంలో 1861 మంది మహిళా ఓటర్లు ఎక్కువగా ఓట్లు వేశారు. పెదకూరపాడు మండలంలో 19,509 మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించు కోగా 18,772 మంది పురుషులు ఓట్లు వేశారు. 737 మంది పురుషులకంటే మహిళలే అత్యధికంగా ఉన్నారు. నియోజకవర్గంలో పురుషుల కంటే మహిళలు 3,636 మంది అధికంగా ఓటు వేశారు. నియోజక వర్గంలో 266 పోలింగ్ కేంద్రాల్లో 2,32,453 మంది ఓటర్లు ఉండగా 1,19,039 మంది మహిళలు, 1,13,398 మంది పురుషులు, ఇతరులు 16 మంది ఉన్నారు. 2,07,307 మంది తమ ఓటు హక్కును వినియోగించు కోవటంతో 89.18 పోలింగ్ శాతం నమోదైంది. నియోజకవర్గంలో ఉన్న ఓట్లు ప్రకారం మహిళల పోలింగ్ శాతం పురుషుల కంటే ఎన్నికల్లో తగ్గింది. ఏది ఏమైనా నియోజకవర్గంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌లో అతివలదే పై చేయిగా నిలిచింది. 2019 ఎన్నికలతో పోలిస్తే ఈ ఎన్నికల్లో రెండు శాతానికి పైగా నియోజక వర్గంలో ఓటింగ్ శాతం పెరిగింది. మహిళా ఓట్లు ఎక్కువగా పోలవ్వటంతో వీరి ఓటింగ్ పైనే ప్రధాన పార్టీలు ఆశలు పెట్టుకున్నాయి.

చికిత్స పొందుతూ

వివాహిత మృతి

యడ్లపాడు, మే 15: అనారోగ్యంతోపాటు ఆర్థిక కారణాలతో వివాహిత మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం యడ్లపాడు మండలం సొలస గ్రామానికి చెందిన సారెడ్డి భారతి(40), భర్త శ్రీనివాసరెడ్డిలు కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. గత కొంతకాలంగా భారతి వెన్నునొప్పితో బాధపడుతోంది. ఆపరేషన్ చేయించనప్పటికీ ఆమె ఆరోగ్యం కుదుటపడలేదు. దీనితో పాటు కుమారుడి చదువుకోసం కొంత అప్పులు కూడా చేశారు. ఈ క్రమంలో మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడింది. ఈ నెల 13రాత్రి అందరూ నిద్రిస్తున్న సమయంలో గడ్డి మందు సేవించింది. చుట్టుపక్కల వారి సాయంతో ఆసుపత్రికి తీసుకొచ్చారు. చికిత్సపొందుతూ భారతి మంగళవారం రాత్రి మృతిచెందింది. కుమారుడు సారెడ్డి నితిన్ రెడ్డి ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్యామ్యూల్ రాజీవ్‌కుమార్ తెలిపారు.

బ్రహ్మంగారి ఆరాధనోత్సవాలు ప్రారంభం



బోయపాలెం బ్రహ్మంగారి ఆలయంలో జరిగిన ఆరాధనోత్సవాలలో పాల్గొని పూజలు చేస్తున్న దంపతులు

యడ్లపాడు, మే 15: మండలంలోని పలు గ్రామాలలో బ్రహ్మంగారి ఆరాధనోత్సవాలు బుధవారం ప్రారంభమ య్యాయి. బోయపాలెంలోని గోవిందమాంబ సమేత శ్రీవీరబ్రహ్మేంద్రస్వాములవారి ఆలయం, యడ్లపాడు మైదవోలు విరాట్ నగర్, ఎర్రచెరువు బీసీ కాలనీలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం, సొలస బ్రహ్మంగారి ఆలయాలలో ఆరాధనోత్సవ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. బోయపాలెం ఆలయంలో 87వ ఆరాధనోత్సవాల సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వసంతాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. దంపతులు ఈ కల్యాణ వేడుకలలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ నెల 17న అన్ని ఆలయాలలో ఆరాధనోత్సవం, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయా ఆలయాల నిర్వాహకులు తెలిపారు.



గోడ పత్రికలను ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ రవి తదితరులు

ఘనంగా డెంగీ దినోత్సవం

నరసరావుపేట లీగల్, మే 15: పట్టణంలో బుధవారం జాతీయ డెంగీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఏ అర్జునరావు, డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ బీ రవి, రవీంద్ర రత్నాకర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డెంగీపై అవగాహన కల్పిస్తూ ప్రచురించిన గోడ పత్రికను వారు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఇళ్ళల్లో, పరిసరాల్లో, తాగునీటి నిల్వల్లో దోమ గుడ్లు పెట్టి సంతానోత్పత్తి చేసి డెంగీలాంటి వ్యాధులను వ్యాపింపచేస్తాయన్నారు. వీటి నివారణకు పనికిరాని వస్తువుల్లో నీటిని తొలగించాలన్నారు. వాడుకునే నీటికి మూతలు ఉంచాలన్నారు. దోమలు కుట్టకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ హనుమకుమార్, డాక్టర్ మురళీకృష్ణ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థి మృతి

నాదెండ్ల, మే 15: మండలంలోని నరసరావుపేట-చిలకలూరిపేట రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో కమ్మ ఈశ్వర్‌కృష్ణ ప్రసాదు (25) అనే బీటెక్ విద్యార్థి మృతి చెందాడు. నాదెండ్ల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నరసరావుపేట పట్టణంలోని సాయినగర్‌కు చెందిన కమ్మ శివరామప్రసాదు కుమారుడు ఈశ్వర్ కృష్ణ ప్రసాదు బెంగుళూరులో బీటెక్ చదువుతున్నాడు. మంగళవారం నరసరావుపేట నుంచి చిలకలూరిపేటలో ఉన్న తన అమ్మమ్మను చూసేందుకు ద్విచక్ర వాహనంపై వచ్చాడు. తిరుగు ప్రయాణంలో కనపర్రుబావి సమీపంలో బుల్లెట్‌కు ఆటో తగలటంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని నరసరావుపేటలోని ఒక వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు. తండ్రి ఫిర్యాదు మేరకు ఎస్ఐ బాలరామిరెడ్డి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేటి నుంచి అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్

నరసరావుపేట లీగల్, మే 15: పల్నాడు జిల్లాలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల్లో నేటి నుంచి అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ ప్రారంభమవుతుందని డీఎం అండ్ హెచ్‌వో బీ రవి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 సంవత్సరాల పైబడిన వారికి షుగర్ వ్యాధితో బాధపడుతున్న వారికి, ఐదు సంవత్సరాల లోపు క్షయ వ్యాధికి గురైన వారికి రెండు సవత్సరాల లోపుగా క్షయ వ్యాధిగ్రస్తులతో కలసి నివశించిన వారికి బాడీ మాస్ ఇండెక్స్ 18లోపు ఉన్న వారికి, పొగతాగిన వారికి ఈ టీకా వేయటం జరుగుతుందన్నారు. టీకా ఎంతో సురక్షితమైందన్నారు. ఇందుకు సంబంధించి గ్రామాల్లో ఆరోగ్య కార్యకర్తలు సర్వే నిర్వహించి అర్హులైన వారికి టీకా వేయనున్నట్లు తెలిపారు. ఆయా విభాగాల ఆషా కార్యకర్తలను సంప్రదించి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.



సత్తెనపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శిస్తున్న ప్రవీణ్

ఓడి పోతున్నామన్న అక్కసుతోనే దాడులు

● పెదకూరపాడు కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్
● వైసీపీ దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న వారికి పరామర్శ

క్రోసూరు, మే 15: ఎన్నికల్లో ఓడి పోతున్నామన్న అక్కసుతోనే వైసీపీకి చెందినవారు టీడీపీవర్గీయులపై దాడులకు తెగబడుతున్నారని పెదకూరపాడు నియోజక వర్గ టీడీపీ కూటమి అభ్యర్థి బాష్యం ప్రవీణ్ విమర్శించారు. ఈ ఎన్నికల రోజు క్రోసూరు మండలంతో సహా వివిధ గ్రామాల్లో జరిగిన గొడవల్లో గాయపడి సత్తెనపల్లిలో చికిత్స పొందుతున్న వారిని బుధవారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీ ఓటమి ఖాయమై పోయిందని వారి చేష్టలతోనే తెలుస్తుందన్నారు. రాష్ట్రంలో అత్యధిక శాతం ఓటింగ్ పోలైందని, ఓటర్లలో చైతన్యం వెల్లి విరిసిందని, ఇది అధికార మార్పిడికి సూచన అన్నారు. రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి రావటంతో పాటు పెదకూరపాడు నియోజక వర్గంలో తాను మంచి మెజార్టీతో విజయం సాధించ బోతున్నట్లు ఆయన చెప్పారు. దాడుల్లో గాయ పడ్డ వారిని ఆయన పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని, వ్యక్తిగతంగా తన సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని భరోసా కల్పించారు. పోలీసులు నిస్పక్షపాతంగా వ్యవహరించి టీడీపీ వారి పై దాడులు చేసి గాయ పరిచిన వ్యక్తుల పై కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎర్రబాలెం, వేల్పూరు, కొత్తపల్లి, దొడ్లేరు, ఆవులవారిపాలెం గ్రామాలకు చెందిన వ్యక్తులను ఆయన పరామర్శించారు. ఆయన వెంట పార్టీ నియోజక వర్గ నాయకులు కంచేటి సాయి బాబు, టీడీపీ నేతలు నలజాల కోటేశ్వర రావు, కుంబా ఏడుకొండలు, కొజ్జా అమరయ్య, పగడాల రాజు, మన్నెం శ్రీనివాసరావు, అనుముల వెంకట రామిరెడ్డి, దుద్దుల యోహాన్ ఉన్నారు.



బాజీ చౌదరి అరెస్టును అడ్డుకుంటున్న మహిళలు, స్థానికులు

శాంతి భద్రలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు

● సమస్యాత్మక గ్రామాల్లో పోలీసు పికెట్ ఏర్పాటు
● సత్తెనపల్లి రూరల్ సీఐ ఎం రాంబాబు

నకరికల్లు, మే 15 : శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఏ స్థాయిలో ఉన్న వ్యక్తుల పైన ఐనా కఠిన చర్యలు తీసుకుంటామని సత్తెనపల్లి రూరల్ సీఐ ఎం రాంబాబు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించిన కుంకలగుంట, చేజర్ల గ్రామాల్లో 30 మంది స్పెషల్ ఫోర్స్‌తో పికెట్ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల రోజు అల్లర్లు జరిగిన రూపెనగుంట్ల, చీమలమర్రి గ్రామాల్లో పోలీసు పికెట్‌ను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు తెలిపారు. కుంకలగుంటలో ఈనెల 13వ తేదీ సోమవారం పోలింగ్ రోజు జరిగిన ఘటన దృష్ట్యా బుధవారం ఎస్ఐ పీ రాంబాబు పోలీసు సిబ్బంది బాజీ చౌదరిని, మరి కొంత మందిని అదుపులోకి తీసుకొని విచారణ అనంతరం వదిలి వేశారు. కాగా గ్రామాల్లో ప్రశాంత వాతావరణానికి ఇబ్బంది కలిగిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని సత్తెనపల్లి ఆర్డీవో వీ.మురళీకృష్ణ అన్నారు. పోలింగ్ తేదీన జరిగిన అల్లర్ల దృష్ట్యా కుంకలగుంట గ్రామంలోకి ఎస్సీలు రావటానికి భయ పడుతున్నారని జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్‌కు కాలనీ వాసులు వినతి పత్రం అందజేశారు. దీంతో కలెక్టర్, సత్తెనపల్లి ఆర్డీవోను విచారించి తగు నివేదిక పంపాలని ఆదేశాలు జారీ చేశారు. బుధవారం రాత్రి సత్తెనపల్లి ఆర్డీవో మురళీకృష్ణ, నకరికల్లు తహసీల్దార్ ఎల్ లక్ష్మీనారాయణ, ఎస్ఐ పీ.రాంబాబులు ఎస్సీ కాలనీకి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. అధైర్య పడవద్దని, ప్రత్యేక పోలీసు బలగాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎవ్వరూ అల్లర్లకు ప్రేరేపించినా, కారకులైన వారిని చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు.

26 మంది పై కేసులు నమోదు

నకరికల్లు మండలంలో 26మందిపై కేసులు నమోదు చేసినట్లు సత్తెనపల్లి రూరల్ సీఐ ఎం రాంబాబు తెలిపారు. గుండ్లపల్లిలో 16 మంది పైన, రూపెనగుంట్లలో 10 మందిపైన కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. సమస్యలు సృష్టించే వారిపై ప్రత్యేకనిఘా ఏర్పాటు చేశామన్నారు. సమస్యలు సృష్టించాలని ప్రయత్నిస్తే గ్రామాల్లోని సీసీ కెమెరాల్లోని రికార్డుల్లో నమోదు అవుతారన్న విషయాన్ని గుర్తుంచు కోవాలన్నారు. సమస్యలు సృష్టించే వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

24 నుంచి పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

● పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు



నరసరావుపేట టౌన్, మే 15: పల్నాడు జిల్లాలో పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 24 నుంచి నిర్వహిస్తున్నామని డీఈవో ఎం.వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. జూన్ 3వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. దీనికి సంబంధించిన హాల్ టికెట్స్ బీఎస్ఈ.ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చునన్నారు. పల్నాడు జిల్లావ్యాప్తంగా పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు రెగ్యులర్ విద్యార్థులు 3730మంది, ప్రైవేట్ విద్యార్థులు 2469మంది మొత్తం 6199మంది 23 పరీక్షాకేంద్రాలలో పరీక్షలకు హాజరవుతారన్నారు. 23 పరీక్షా కేంద్రాలలో 23మంది చీఫ్ సూపరింటెండెంట్స్, 23మంది డిపార్టుమెంట్ ఆఫీసర్స్, 290మంది ఇన్విజిలేటర్స్‌ను నియమించామని చెప్పారు. దీనికి సంబంధించి పరీక్షల పర్యవేక్షణ కోసం మూడు ఫ్లయింగ్ స్క్వాడ్‌లు నియమించాలమని డీఈవో వివరించారు.

టీడీపీ, వైసీపీ నేతలపై కేసులు నమోదు

నరసరావుపేట లీగల్, మే 15: సాధారణ ఎన్నికలకు సంబంధించి గత సోమవారం పట్టణంలో చోటు చేసుకున్న హింసాత్మక ఘటనలకు సంబంధించి టీడీపీ నేతలపై ఐదు కేసులు, వైసీపీ నేతలపై రెండు కేసులు పట్టణ పోలీసు స్టేషన్‌లో నమోదయ్యాయి. టీడీపీ నేతలపై ఎస్సీ, ఎస్టీ కేసులు, దాడి కేసు, వాహనం ధ్వంసం, దహనం తదితర ఆరోపణలపై డాక్టర్ అరవింద బాబు, దేసిరెడ్డి చిన్నపరెడ్డి, బెల్లంకొండ అనీల్, సింహాద్రి యాదవ్ తదితరులపై కేసులు నమోదయ్యాయి. ఈకేసు పాలపాడుకు చెందిన కత్తి మహేంద్ర, పట్టణానికి చెందిన గంటెనపాటి గాబ్రియేలులు ఫిర్యాదు మేరకు నమోదయ్యాయి. కాగా వైసీపీ నాయకులపై కారు ధ్వంసం, దహనం తదితర ఆరోపణలపై రెండు కేసులు నమోదయ్యాయి. పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన మక్కెన అంకమరావు ఫిర్యాదుమేరకు ఈ రెండు కేసులు నమోదయ్యాయి. కాగా వైసీపీ నాయకులపై హైదరాబాద్‌కు చెందిన రిపోర్టర్ ఎస్.పవన్‌కుమార్ ఫిర్యాదు మేరకు మరో కేసు నమోదు కావాల్సి ఉంది. ఈ మేరకు తాను రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తనపై వైసీపీ వర్గీయులు దాడిచేసి 64వేలు విలువైన సెల్‌ఫోన్ తీసుకున్నట్లు ఫిర్యాదు చేశారు.

పల్నాడు వార్తలు



అనాథ యాచకులను చేరదీస్తున్న శ్రీకరుణ ఆశ్రమ నిర్వాహకుడు కాశయ్య తదితరులు

అనాథ యాచకులు శ్రీకరుణ ఆశ్రమానికి తరలింపు

నరసరావుపేట టౌన్, మే 15: అనాథ వృద్ధులను మానవత్వంతో ప్రకాశం జిల్లా పడమర వీరాయపాలెంలో ఉన్న శ్రీకరుణ వృద్ధాశ్రమం మానవత్వంతో అక్కున చేర్చుకుంటోంది. వివరాలలోకి వెళితే పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న నారాయణమూర్తి పట్టణంలో రైల్వేస్టేషన్ సమీపంలో ఇద్దరు అనాథ యాచకులను గుర్తించి వృద్ధాశ్రమ నిర్వాహకుడు కాశయ్యకు సమాచారం అందించారు. స్పందించిన కాశయ్య వృద్ధుడు, వృద్ధురాలిని గమనించి వారికి స్నానం చేయించి, దుస్తులను మార్చి వృద్ధాశ్రమానికి బుధవారం తరలించారు. ఆ యాచక వృద్ధులు తాము ఎవరో, పేర్లుకూడా చెప్పలేని స్థితిలో ఉన్నారని కాశయ్య వివరించారు. తరలింపునకు అయ్యే ఖర్చు నారాయణమూర్తి అందజేశారన్నారు. గతంలో కూడా అనాథ వృద్ధులను, యాచకుల గురించి సమాచారం ఇవ్వడంతో తీసుకెళ్ళామని అన్నారు. స్వచ్ఛందంగా, నిష్కల్మషంగా సేవలందించే కాశయ్యను నారాయణమూర్తి అభినందించారు.

24 నుంచి పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

● పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు



నరసరావుపేట టౌన్, మే 15: పల్నాడు జిల్లాలో పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 24 నుంచి నిర్వహిస్తున్నామని డీఈవో ఎం.వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. జూన్ 3వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. దీనికి సంబంధించిన హాల్ టికెట్స్ బీఎస్ఈ.ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చునన్నారు. పల్నాడు జిల్లావ్యాప్తంగా పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు రెగ్యులర్ విద్యార్థులు 3730మంది, ప్రైవేట్ విద్యార్థులు 2469మంది మొత్తం 6199మంది 23 పరీక్షాకేంద్రాలలో పరీక్షలకు హాజరవుతారన్నారు. 23 పరీక్షా కేంద్రాలలో 23మంది చీఫ్ సూపరింటెండెంట్స్, 23మంది డిపార్టుమెంట్ ఆఫీసర్స్, 290మంది ఇన్విజిలేటర్స్‌ను నియమించామని చెప్పారు. దీనికి సంబంధించి పరీక్షల పర్యవేక్షణ కోసం మూడు ఫ్లయింగ్ స్క్వాడ్‌లు నియమించాలమని డీఈవో వివరించారు.

టీడీపీ, వైసీపీ నేతలపై కేసులు నమోదు

నరసరావుపేట లీగల్, మే 15: సాధారణ ఎన్నికలకు సంబంధించి గత సోమవారం పట్టణంలో చోటు చేసుకున్న హింసాత్మక ఘటనలకు సంబంధించి టీడీపీ నేతలపై ఐదు కేసులు, వైసీపీ నేతలపై రెండు కేసులు పట్టణ పోలీసు స్టేషన్‌లో నమోదయ్యాయి. టీడీపీ నేతలపై ఎస్సీ, ఎస్టీ కేసులు, దాడి కేసు, వాహనం ధ్వంసం, దహనం తదితర ఆరోపణలపై డాక్టర్ అరవిందబాబు, దేసిరెడ్డి చిన్నపరెడ్డి, బెల్లంకొండ అనీల్, సింహాద్రి యాదవ్ తదితరులపై కేసులు నమోదయ్యాయి. ఈ కేసు పాలపాడుకు చెందిన కత్తి మహేంద్ర, పట్టణానికి చెందిన గంటెనపాటి గాబ్రియేలులు ఫిర్యాదు మేరకు నమోదయ్యాయి. కాగా వైసీపీ నాయకులపై కారు ధ్వంసం, దహనం తదితర ఆరోపణలపై రెండు కేసులు నమోదయ్యాయి. పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన మక్కెన అంకమరావు ఫిర్యాదుమేరకు ఈ రెండు కేసులు నమోదయ్యాయి. కాగా వైసీపీ నాయకులపై హైదరాబాద్‌కు చెందిన రిపోర్టర్ ఎస్.పవన్‌కుమార్ ఫిర్యాదు మేరకు మరో కేసు నమోదు కావాల్సి ఉంది. ఈ మేరకు తాను రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు ఆయన తెలిపారు. తనపై వైసీపీ వర్గీయులు దాడిచేసి 64వేలు విలువైన సెల్ ఫోన్‌ను తీసుకున్నట్టు ఫిర్యాదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థి మృతి

నాదెండ్ల, మే 15: మండలంలోని నరసరావుపేట-చిలకలూరిపేట రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో కమ్మ ఈశ్వర్‌కృష్ణ ప్రసాదు (25) అనే బీటెక్ విద్యార్థి మృతి చెందాడు. నాదెండ్ల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నరసరావుపేట పట్టణంలోని సాయినగర్‌కు చెందిన కమ్మ శివరామప్రసాదు కుమారుడు ఈశ్వర్ కృష్ణ ప్రసాదు బెంగుళూరులో బీటెక్ చదువుతున్నాడు. మంగళవారం నరసరావుపేట నుంచి చిలకలూరిపేటలో ఉన్న తన అమ్మమ్మను చూసేందుకు ద్విచక్ర వాహనంపై వచ్చాడు. తిరుగు ప్రయాణంలో కనపర్రుబావి సమీపంలో బుల్లెట్‌కు ఆటో తగలటంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని నరసరావుపేటలోని ఒక వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు. తండ్రి ఫిర్యాదు మేరకు ఎస్ఐ బాలరామిరెడ్డి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



గోడ పత్రికలను ఆవిష్కరిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ రవి తదితరులు

ఘనంగా డెంగీ దినోత్సవం

నరసరావుపేట లీగల్, మే 15: పట్టణంలో బుధవారం జాతీయ డెంగీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఏ అర్జునరావు, డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ బీ రవి, రవీంద్ర రత్నాకర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డెంగీపై అవగాహన కల్పిస్తూ ప్రచురించిన గోడ పత్రికను వారు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఇళ్ళల్లో, పరిసరాల్లో, తాగునీటి నిల్వల్లో దోమ గుడ్లు పెట్టి సంతానోత్పత్తి చేసి డెంగీలాంటి వ్యాధులను వ్యాపింపచేస్తాయన్నారు. వీటి నివారణకు పనికిరాని వస్తువుల్లో నీటిని తొలగించాలన్నారు. వాడుకునే నీటికి మూతలు ఉంచాలన్నారు. దోమలు కుట్టకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ హనుమకుమార్, డాక్టర్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్

నరసరావుపేట లీగల్, మే 15: పల్నాడు జిల్లాలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల్లో నేటి నుంచి అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ ప్రారంభమవుతుందని డీఎం అండ్ హెచ్‌వో బీ రవి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 సంవత్సరాల పైబడిన వారికి షుగర్ వ్యాధితో బాధపడుతున్న వారికి, ఐదు సంవత్సరాల లోపు క్షయ వ్యాధికి గురైన వారికి రెండు సవత్సరాల లోపుగా క్షయ వ్యాధిగ్రస్తులతో కలసి నివశించిన వారికి బాడీ మాస్ ఇండెక్స్ 18లోపు ఉన్న వారికి, పొగతాగిన వారికి ఈ టీకా వేయటం జరుగుతుందన్నారు. టీకా ఎంతో సురక్షితమైందన్నారు. ఇందుకు సంబంధించి గ్రామాల్లో ఆరోగ్య కార్యకర్తలు సర్వే నిర్వహించి అర్హులైన వారిని గుర్తించాలన్నారు. వీరందరికీ టీకా వేయనున్నట్టు తెలిపారు. ఆయా విభాగాలకు చెందిన వారు ఆషా కార్యకర్తలను సంప్రదించి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

రెడ్డిపాలెం వైసీపీ నాయకుల నుంచి ప్రాణహాని ఉంది

● గోదా రమేష్ కుమార్

రొంపిచర్ల, మే 15: రెడ్డిపాలెం గ్రామ వైసీపీ నాయకుల నుంచి తనకు ప్రాణహాని ఉందని నరసరావుపేట జాతీయ జనసేన పార్టీ పార్లమెంట్, అసెంబ్లీ అభ్యర్థి గోదా రమేష్ కుమార్ బుధవారం పేర్కొన్నారు. ఈ నెల 13వ తేదీన పోలింగ్ సరళిని పరిశీలించేందుకు రెడ్డిపాలెం జడ్పీ పాఠశాలలోని పోలింగ్ కేంద్రం వద్దకు వెళ్ళగా తనపై పలువురు వైసీపీ నాయకులు దాడి చేశారన్నారు. ఈ ఘటనపై రొంపిచర్ల పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని పేర్కొన్నారు. ఇంతవరకు ఈ సంఘటనపై పోలీసులు చర్యలు తీసుకోలేదని తెలిపారు. ఈ ఘటనపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయనున్నట్టు తెలిపారు.

పూరిల్లు దగ్ధం

బొల్లాపల్లి, మే 15: మండలంలోని కనమలచెరువు శివారు గాంధీనగర్‌లో బుధవారం గ్రామానికి చెందిన ఎం.బాలాజీనాయక్ పూరిల్లు దగ్ధమైంది. ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడటంతో ఆస్తి నష్టం సంభవించింది. అగ్ని ప్రమాద విషయం తెలుసుకున్న వినుకొండ అగ్నిమాపక సిబ్బంది గాంధీనగర్ చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో విలువైన వస్తువులు, డాక్యుమెంట్లు అగ్నికి ఆహుతయ్యాయని, బాలాజీ కుటుంబసభ్యులు రోదిస్తున్న తీరు చూపరులను కంట తడి పెట్టించింది. కాగా సుమారు రూ.1.50 లక్షలు ఆస్తి నష్టం సంభవించినట్టు బాలాజీ నాయక్ కుటుంబసభ్యులు తెలిపారు.

పట్టణ ఓటర్లు గెలిపించేదెవరినో?

● మండలాల కంటే పట్టణంలో తగ్గిన ఓటింగ్ శాతం

● పట్టణ ఓటర్లు మావైపే అంటున్న ఇరుపార్టీలు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

నరసరావుపేట పట్టణ ఓటర్లు అభ్యర్థుల గెలుపు ఓటముల్లో కీలకంగా మారారు. మునిసిపాలిటీలోని ఓటర్లు ఎవరిని గెలిపిస్తారో. మండలాల కంటే పట్టణంలో పోలింగ్ శాతం తగ్గింది. ఇరు పార్టీల అభ్యర్థులు పట్టణ ఓటర్లు తమ వైపే మొగ్గు చూపారని, విజయం మాదేనని ఎవరికి వారు అంచనా వేస్తున్నారు. నరసరావుపేట రూరల్, రొంపిచర్ల మండలాల్లో పోలింగ్ సరళిపై ఇరుపార్టీలు ఒక అంచనాకు వచ్చాయి. అయితే పట్టణ ఓటర్లు అధికంగా ఎటువైపు మొగ్గు చూపారనే అంశంపై కచ్చితంగా అంచనా వేయలేకపోతున్నారు. నియోజకవర్గంలో మొత్తం ఓట్లు 2,32,778. వీటిలో 1,92,428 ఓట్లు పోలయ్యాయి. పోస్టల్ బ్యాలెట్లు 3,551, హోం ఓటింగ్ 176ఓట్లు పోలయ్యాయి. 82.67 శాతం పోలింగ్ నమోదైంది.



పట్టణంలో ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లు

పట్టణంలో 1,07,341 ఓటర్లు వుండగా 77,495 పోలు కాగా 72.19 శాతం పోలింగ్ నమోదైంది. గ్రామాల వారీగా పోలైన ఓట్ల వివరాలు ఇలా వున్నాయి.

గ్రామం	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	పోలింగ్ శాతం
నరసరావుపేట రూరల్‌లో...			
పమిడిపాడు	4472	3871	86.53
రావిపాడు	5983	5183	86.62
ములకలూరు	3187	2920	91.62
కేఎం అగ్రహారం	1368	1243	90.86
రెడ్డిపాలెం	2016	1819	90.22
ఇస్సపాలెం	2489	2140	85.97
దొండపాడు	2108	1900	90.13
రంగారెడ్డిపాలెం	856	763	89.14
జొన్నలగడ్డ	3810	3378	88.66
కేసానుపల్లి	2495	2204	88.33
బసికాపురం	662	606	91.54
కొత్తపాలెం	340	331	97.35
లింగంగుంట్ల	6727	5213	77.49
ఇక్కుర్రు	3267	2865	87.65
అల్లూరివారిపాలెం	2267	1972	89.98
పాలపాడు	2650	2373	89.54
కాకాని	2264	2046	90.37
అర్వపల్లి	1014	927	91.42
ఉప్పలపాడు	3268	2685	82.16
పెట్లూరివారిపాలెం	3092	2799	90.52
యక్కలవారిపాలెం	1113	1060	95.24
కొండకావూరు	940	828	88.09
పమిడిమర్రు	1726	1629	94.38
యలమంద	4151	3384	81.52
చినతురకపాలెం	2700	2500	92.59
గురవాయపాలెం	3672	3280	89.32
గోనెపూడి	2419	2254	93.17
పెదతురకపాలెం	829	754	90.95
మునిసిపాల్టీలో..	1,07,341	77,495	72.19

గ్రామం	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	పోలింగ్ శాతం
రొంపిచర్ల మండలంలో...			
ఎడ్వర్డుపేట	894	812	99.80
చాకలికుంట	533	507	95.12
కొత్తపల్లి	2409	2060	85.51
రెడ్డిపాలెం	2992	2720	90.90
మర్రిచెట్టుపాలెం	1138	1055	92.71
విప్పర్ల	2572	2255	87.67
మాచవరం	2634	2345	89.02
నలగార్లపాడు	1661	1449	87.23
పరగటిచర్ల	1522	1367	89.81
సంతగుడిపాడు	4713	4084	86.65
కర్లకుంట	1614	1432	88.72
దాసరిపాలెం	316	286	90.51
ఆరేపల్లి	1658	1513	91.25
బుచ్చిపాపన్నపాలెం	2139	1802	84.24
రామిరెడ్డిపాలెం	1048	928	88.55
రొంపిచర్ల	5535	4653	84.06
కొనకంచివారిపాలెం	1284	1192	92.83
గోగులపాడు	3314	2958	89.25
అలవాల	2139	1903	88.96
సుబ్బయ్యపాలెం	1080	954	88.33
తురిమెళ్ల	761	682	89.62
అన్నవరప్పాడు	634	577	91.01
వీరవట్నం	1783	1569	87.99
ముత్తనపల్లి	1091	991	90.83
మునమాక	1480	1323	89.39
విప్పర్లపల్లి	1674	1503	89.78
వడ్లమూడివారిపాలెం	2032	1753	86.26
తుంగపాడు	721	631	87.51
అన్నవరం	2181	1826	83.72
మొత్తం	2,32,778	1,88,701	81.06

ఈపూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వెంకయ్య లేని లోటు పూడ్చలేనిది

● మాజీ ఎమ్మెల్యేలు జీవీ, మక్కెన

వినుకొండ టౌన్, మే 15: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఈపూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గన్నమనేని వెంకయ్య సంస్మరణ సభ కారంపూడి రోడ్డులోని తారకరామానగర్‌లోని గ్రీన్‌పార్క్ అపార్టుమెంట్ వద్ద బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులుతోపాటు ఆయన సతీమణి గోనుగుంట్ల లీలావతి, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతోపాటు టీడీపీ సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ తనకున్న సన్నిహితుల్లో వెంకయ్య ఒకరని, రాజకీయాల్లో సీనియర్‌గా ఉన్న ఆయన ఎప్పుడూ సలహాలు సూచనలు ఇస్తూ పార్టీకి తనకు అండగా ఉండేవారన్నారు. 2019 ఎన్నికల్లో తాను ఓడిపోయినప్పుడు తనకు ఎంతో మనోధైర్యాన్ని ఇచ్చి పార్టీ అభివృద్ధికి విశేషకృషి చేశారన్నారు. రాష్ట్రంలో కూటమికి 135సీట్లుకు పైగా రాబోతున్నాయని, తానే ఎమ్మెల్యేగా గెలవబోతున్నానని ఈ విజయోత్సవ వేడుకల్లో ఆయన లేరనే బాధ ఉందన్నారు. కొండాయపాలెంలో వెంకయ్య జ్ఞాపకార్థం మంచి కార్యక్రమం చేస్తామని తెలిపారు. తనకుటుంబానికి వ్యక్తిగతంగా పార్టీ పరంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లడుతూ పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే వారిలో వెంకయ్య ఒకరని, తన చినప్పటి నుంచి వెంకయ్యతో మంచి సంబంధం ఉండేవని, తన వివాహం కూడా ఆయనే దగ్గరుండి జరిపించారన్నారు. తనకుటుంబానికి అంత సన్నిహితంగా ఉండే వ్యక్తి ఈరోజు లేరంటే నమ్మలేకపోతున్నామని తన తండ్రి వెంకయ్యకు అపరిమితమైన గౌరవం ఉండేదని నాటి రోజున గుర్తు చేసుకొని కంటతడి పెట్టుకున్నారు. పార్టీలకు అతీతంగా వ్యక్తిగత సంబంధాలు దెబ్బతినకుండా వెంకయ్య అందరితో సమానంగా ఉండే వారని కొనియాడారు. ఆయనను ప్రతి సంవత్సరం స్మరించుకునే విధంగా కార్యక్రమాలు చేపడతామని అన్నారు.



గన్నమనేని వెంకయ్య చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న జీవీ ఆంజనేయులు, లీలావతి, మక్కెన

కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి నిశంకర శ్రీనివాసరావు, రాయల్ నాగశ్రీను, బొల్లా వెంకటకోటయ్య, షమీమ్, పీవీ సురేష్, జగ్గారావు, సైదారావు, రామకోటేశ్వరరావు, మోదుగుల సత్యంలతోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వివాహిత మృతి

యడ్లపాడు, మే 15: అనారోగ్యంతోపాటు ఆర్థిక కారణాలతో వివాహిత మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం యడ్లపాడు మండలం సొలస గ్రామానికి చెందిన సారెడ్డి భారతి(40), భర్త శ్రీనివాసరెడ్డిలు కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. గత కొంతకాలంగా భారతి వెన్నునొప్పితో బాధపడుతోంది. ఆపరేషన్ చేయించనప్పటికీ ఆమె ఆరోగ్యం కుదుటపడలేదు. దీనితో పాటు కుమారుడి చదువుకోసం కొంత అప్పులు కూడా చేశారు. ఈ క్రమంలో మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడింది. ఈ నెల 13రాత్రి అందరూ నిద్రిస్తున్న సమయంలో గడ్డిమందు సేవించింది. చుట్టుపక్కల వారి సాయంతో ఆసుపత్రికి తీసుకొచ్చారు. చికిత్సపొందుతూ భారతి మంగళవారం రాత్రి మృతిచెందింది. కుమారుడు సారెడ్డి నితిన్‌రెడ్డి ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్యామ్యూల్ రాజీవ్‌కుమార్ తెలిపారు.


వినుకొండ నియోజకవర్గంలో 89.22 శాతం పోలింగ్

వినుకొండ టౌన్, మే 15: నియోజకవర్గంలో పోలింగ్ 89.22 శాతంగా నమోదైంది. ఓటింగ్ నమోదైన శాతాన్ని పరిశీలిస్తే వినుకొండ నియోజకవర్గంలో మొత్తం 2,64,559 మంది ఓటర్లు ఉండగా పురుషులు 1,31,174, స్త్రీలు 1,33, 365 మంది, 20 మంది ట్రాన్స్‌జెండర్స్ ఉన్నారు. బొల్లాపల్లి మండలంలో 53, 667 మంది ఓటర్లు ఉండగా 48,228 మంది ఓటు హక్కును వినియోగించుకొని 89.93 శాతంగా నమోదైంది. ఈపూరులో 39,480 మంది ఓటర్లు ఉండగా 35,651 మంది ఓటు హక్కును వినియోగించుకొని 90.30 శాతంగా నమోదైంది. శావల్యాపురం 32,625 మందికి గాను 29,327 మంది ఓటు హక్కు వినియోగించుకొని 89.89గా నమోదైంది.

వినుకొండ పట్టణం, మండలంలో 92,576 మంది ఓటర్లు గాను 80,690 మంది ఓటు హక్కును వినియోగించుకొని 87.16శాతం నమోదైంది. నూజండ్ల 46,251 ఓట్లను గాను 42,140 మంది ఓటు హక్కును వినియోగించుకొని 91.11శాతంగా నమోదైంది. మండలాల వారిగా పరిశీలిస్తే అత్యధికంగా నూజండ్ల మండలం, అత్యల్పంగా వినుకొండ మండలంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ప్రజాప్రతినిధులు లేకుండా మండల ప్రజాపరిషత్ సమావేశం

● రిజిస్టర్‌లో సంతకం చేసి వెళ్లారని బుకాయించిన అధికారులు



ఎంపీడీవో నరసయ్య ప్రారంభం ఉపాన్యాసంతో ముగిసిన సర్వసభ్య సమావేశం, మొక్కుబడిగా మండలపరిషత్ సమావేశానికి హాజరైన వివిధ శాఖల అధికారులు

వినుకొండ, మే 15: వినుకొండ మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ అధికారుల అనుమతితో బుధవారం ఎంపీడీవో నర్సయ్య, ఎంపీపీ పగడాల జయశ్రీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. అధికారులు ముందస్తుగా ప్రజాప్రతినిధులకు సమాచారం ఇచ్చినప్పటికీ సభ ప్రారంభ సమయానికి వారు కనిపించలేదు. తీర్మానాలు లేకపోవడంతో అధికారులు మొక్కుబడిగా సమావేశానికి హాజరయ్యారు. కోరంలేని సమావేశం ఏమిటని అధికారులను విలేకరులు ప్రశ్నించగా అదేమిలేదని ప్రజాప్రతినిధులు వచ్చి సంతకాలు చేసి వెళ్లారని, రిజిస్టర్ చూపించడం కొసమెరుపు. రిజిస్టర్‌లో ఎంపీపీతోపాటు మొత్తం ఆరుగురు సంతకాలు చేసినట్లు అధికారులు తెలిపారు. గతంలో అన్నీతానై వ్యవహరించిన ఎంపీపీ భర్త పి.వెంకటరామిరెడ్డి సభకు దూరంగా ఉండడం గమనార్హం.

గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

యడ్లపాడు, మే 15 : యడ్లపాడు మండలం తిమ్మాపురం జీపీ ఆయిల్ మిల్లు సమీపంలోని ఖాళీ స్థలంలో ఓ గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని పోలీసులు బుధవారం గుర్తించినట్లు ఎస్ఐ శ్యామ్యూల్ రాజీవ్‌కుమార్ తెలిపారు. మృతురాలి వయస్సు సుమారు 30 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉంటుందని, ఎర్రటి ప్యాంటు, నలుపు, తెలుపు రంగుల డిజైను కలిగిన టాప్ ధరించి ఉందన్నారు. రెండు రోజుల క్రితం మృతి చెంది ఉండవచ్చని, అనుమానాస్పద మృతిగా కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతురాలిని గుర్తించి వివరాలు తెలిసినవారు చిలకలూరిపేట రూరల్ సీఐ 9440796268, యడ్లపాడు ఎస్ఐ 9440796256 నంబర్లను సంప్రదించాలని కోరారు.

జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడిగా కందిమళ్ళ నియామకం



తిరుపతి రాయుడు

చిలకలూరిపేట అర్బన్, మే 15: చిలకలూరిపేట నియోజకవర్గంలో పల్నాడు జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడిగా కందిమళ్ళ తిరుపతి రాయుడు నియామకాన్ని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ప్రకటించారు. ఈ సదర్భంగా తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు ప్రత్తిపాటికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తిరుపతి రాయుడు అన్నారు.

నాదెండ్ల మండలంలో 88 శాతం పోలింగ్

నాదెండ్ల, మే 15: మండలంలోని పలు గ్రామాల్లో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ 88.32 శాతంగా నమోదైంది. మండలంలో మొత్తం 57 పోలింగ్ బూత్‌లు ఉన్నాయి. ఓటర్ల సంఖ్య 53,169 కాగా 46,961 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. వీరిలో పురుషులు 22,971, మహిళలు 23,970, ట్రాన్స్ జెండర్లు 20 మంది ఉన్నారు. సాతులూరులో 5,931 మందికి గాను 5,243 మంది, కనపర్రులో 3,443కిగాను 3088, ఇర్లపాడులో 1341కి గాను 1262 మంది, అప్పాపురంలో 2160కి గాను 1894, అమీన్‌సాహెబ్‌పాలెంలో 974గాను 863, గణపవరంలో 13,847కు గాను 11,561, ఎండుగుంపాలెంలో 1688కి గాను 1553, నాదెండ్లలో 7,615కు గాను 6,759, తూబాడులో 3,601కి గాను 3,248, చందవరంలో 3154గాను 2931 మంది, బుక్కాపురంలో 1404కు గాను 1323మంది, గొరిజవోలులో 2545కు గాను 2308, సంక్రాంతిపాడులో 3122 గాను 2803, చిరుమామిళ్ళలో 2344 గాను 2125 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు.



బ్యాలెట్ ఓట్లతోపాటు హోమ్‌టూ ఓట్ల బాక్సులకు నాయకుల సమక్షంలో సీల్‌వేస్తున్న అధికారులు

ట్రెజరీలోకి పోస్టల్, హోమ్‌ఓట్ బ్యాలెట్ పత్రాలు

వినుకొండ, మే 15: ఇటీవల నర్సరావుపేటరోడ్డులోని లయోలా పాఠశాలలో సార్వత్రిక ఎన్నికల్లో జరిగిన పోస్టల్ బ్యాలెట్‌తోపాటు హోమ్‌టూ ఓటు బ్యాలెట్లను పార్టీ కంటెస్టింగ్ క్యాండెట్స్, ఇండిపెడెంట్స్, చీఫ్ ఏజెంట్ల సమక్షంలో ఆర్వో సుబ్బారావు ఇతర అధికారులతో కలిసి బుధవారం భద్రపరిచారు. వివిధ బాక్సుల్లో ఉన్న పోస్టల్ బ్యాలెట్ ఓట్లన్నీ ఒక పెట్టెలో భద్రపరిచి సీసీ కెమెరా నిఘాలతో సమీపంలోని ట్రెజరీ కార్యాలయంలో భద్రపరిచారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా నమోదైన 2560 ఓట్లతోపాటు, హోంటూ ఓటు 351 ఓట్లను మొత్తాన్ని బాక్సుల్లో భద్రపరిచి వివిధ రాజకీయ నాయకుల సమక్షంలో సీల్ వేసినట్లు ఆయన తెలిపారు.

అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నిస్తే చర్యలు

● శావల్యాపురం ఎస్ఐ సురేష్

శావల్యాపురం, మే 15: గ్రామాల్లో లేనిపోని అల్లర్లు సృష్టించేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ చల్లా సురేష్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఆయన మాట్లాడుతూ కలెక్టర్ లోతేటి శివశంకర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా 144సెక్షన్ అమల్లో ఉందని, కాబట్టి ప్రజలంతా బజార్లలో ముగ్గురి కంటే ఎక్కువ గుంపులుగా ఉండరాదన్నారు. పోలింగ్ రోజున జరిగిన స్వల్ప వివాదాలు పునరావృతం కాకుండా ప్రజలంతా సంయమనం పాటించాలని, శాంతియుతంగా ప్రజలంతా కలసిమెలసి ఉండాలన్నారు. ఎదుటివారిని రెచ్చగొట్టి గొడవలకు ప్రేరేపించే వ్యక్తులతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, గ్రామాలలో ఏవైనా సమస్యలుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కల్పించేలా ఎవ్వరైనా ప్రవర్తిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అయనతో రైటర్ శ్రీనివాసరావు, కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

ఆటో ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

కొండ్రముట్ల (ఈపూరు), మే 15: ముందువెళ్తున్న ఆర్టీసీ బస్సును తప్పించే క్రమంలో ఆటో బోల్తాపడి ఇద్దరికి గాయాలైన ఘటన మండలంలోని కొండ్రముట్ల సమీపంలో బుధవారం జరిగింది. బోడెపూడివారిపాలెం నుంచి వినుకొండ వెళ్తున్న ఆటో హైదరాబాద్ నుంచి పొదిలి వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఓవర్‌టేక్ చేయబోయి పక్కనే పొలాల్లోకి దూసుకెళ్ళి బోల్తాకొట్టింది. ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న దారా సుజాతకు తీవ్రగాయాలు కాగా ఏసుకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను బంధవులు ఆస్పత్రికి తరలించారు.

శావల్యాపురంలో 89.8శాతం పోలింగ్ నమోదు

శావల్యాపురం, మే 15: మండలంలోని 15గ్రామపంచాయతీలలోని 34పోలింగ్ బూత్‌లలో మొత్తం 32,625మంది ఓటర్లుండగా వారిలో 29,308మంది సోమవారం తమ ఓటుహక్కును వినియోగించుకొన్నారు. మండలవ్యాప్తంగా 89.8శాతం పోలింగ్ నమోదైంది. గ్రామపంచాయతీల వారీగా కారుమంచిలో 3929మందికి గాను 3476మంది (88.4శాతం), గుంటుపాలెంలో 1100మందికి గాను 959మంది (87.1శాతం), వయ్యకల్లులో 1218మందికి గాను 1131మంది (92.8శాతం), మతుకుమల్లిలో 2840మందికి గాను 2536మంది (89.2శాతం), బొందిలిపాలెంలో 1073 మందికి గాను 973మంది (90.6శాతం), శానంపూడిలో 1499మందికి గాను 1331మంది (88.7శాతం), ముండ్రువారిపాలెంలో 1232మందికి గాను 1142మంది (92.6శాతం), చిన్నకంచెర్లలో 1079మందికి గాను 989 మంది (91.6శాతం), పిచికలపాలెంలో 1487మందికి గాను 1415మంది (95.1శాతం), కనమర్లపూడిలో 1992మందికిగాను 1787మంది (89.7 శాతం), శావల్యాపురంలో 3371మందికి గాను 2803మంది (83.1శాతం), కొత్తలూరులో 1546మందికి గాను 1442మంది (93.2శాతం), ఇర్లపాడులో 879మందికి గాను 843మంది (95.9శాతం), పొట్లూరులో 2954మందికి గాను 2719మంది (92శాతం), వేల్పూరులో 6426మందికి గాను 5762మంది (89.6శాతం) ఓటుహక్కును వినియోగించుకున్నారు.

రెడ్డిపాలెం జడ్పీ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

రొంపిచర్ల, మే 15: మండలంలోని రెడ్డిపాలెం జడ్పీ పాఠశాలలో 2009 - 2010 జడ్పీ పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా తమకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. తాము చదువుకున్న రోజులను గుర్తుకు తెచ్చుకున్నారు. తాము ప్రస్తుతం ఏఏ వృత్తులలో ఉన్నదీ తెలుసుకుని సంతోషంగా గడిపారు.



బోయపాలెం బ్రహ్మంగారి ఆలయంలో జరిగిన ఆరాధనోత్సవాలలో పాల్గొని పూజలు చేస్తున్న దంపతులు

ప్రారంభమైన బ్రహ్మంగారి ఆరాధనోత్సవాలు

యడ్లపాడు, మే 15: మండలంలోని పలు గ్రామాలలో బ్రహ్మంగారి ఆరాధనోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. బోయపాలెంలోని గోవిందమాంబ సమేత శ్రీవీరబ్రహ్మేంద్రస్వాములవారి ఆలయం, యడ్లపాడు మైదవోలు విరాట్‌నగర్, ఎర్రచెరువు బీసీ కాలనీలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం, సొలస బ్రహ్మంగారి ఆలయాలలో ఆరాధనోత్సవ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. బోయపాలెం ఆలయంలో 87వ ఆరాధనోత్సవాల సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వసంతాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. దంపతులు ఈ కల్యాణ వేడుకలలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ నెల 17న అన్ని ఆలయాలలో ఆరాధనోత్సవం, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయా ఆలయాల నిర్వాహకులు తెలిపారు.